నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

వరంగల్-ములుగు

మంగళవారం ఆగస్టు 20, 2024 www.navatelangana.com






రాఖీ పండుగ సందర్భంగా
సీఎం రేవంత్‌రెడ్డికి రాఖి కట్టిన మంత్రులు సీతక్క, కొండా సురేఖ ఎంపీ కడియం కవిత, మేయర్ గుండు సుధారాణి

ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతరు..

పరిష్కారానికి నోచుకోని సమస్య

నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేట మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిలో నీటి నిల్వలతో పరిస్థితి అధ్వానంగా ఉందని రెండు రోజుల క్రితం సోషల్ మీడి యాలో వైరల్ అవుతున్న క్ర మంలో వెంటనే స్పందించిన వర్ధన్న పేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు మున్సిపల్ సిబ్బంది కేవలం తూతూ మంత్రంగా బ్లీచింగ్ వేసి చేతులు దులుపుకున్నారు. సమస్యపై వెంటనే స్పందించి అధికారులను ఆదేశించినా ఇప్పటికీ పరిష్కారం కాకపోవడంతో ఎమ్మెల్యే మాటకు కూడా విలువ లేదా అని ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.

ధర్నా శిబిరంలోనే జూడాల రాఖీ పండుగ

మద్దతు తెలిపిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి
ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన మహిళా జూనియర్ డాక్టర్లు
స్త్రీల రక్షణ కోసం ప్రతిజ్ఞ చేసిన వైద్యులు

నవతెలంగాణ-వరంగల్

యువ వైద్యురాలిపై అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ వరంగల్ ఎంజీఎంలో జూడాలు చేపట్టిన నిరసన దీక్షలు ఆరవ రోజుకు చేరాయి.



మద్దతుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి దీక్ష శిబిరానికి చేరుకొని జూడాలకు మద్దతు తెలిపారు. ఎంజీఎంలోని సమస్యల పరిష్కారం వేగవంతం చేయాలని ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ మురళికి ఆదేశాలు జారీ చేశారు. కాకతీయ మెడికల్ కాలేజీ లోని రోడ్లు కూడా వారం లోపు శకుస్థాపన చేసి పనులు ప్రారంభం చేస్తాము అని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేకు, సూపరింటెండెంట్‌కు , పోలీస్‌లకు, జూనియర్ డాక్టర్లకు మహిళా జూనియర్ డాక్టర్లు రాఖీలు కట్టారు. స్త్రీల రక్షణ కోసం వైద్యులు ప్రతిజ్ఞ చేశారు. ఎంజీఎంలో సెక్యూరిటీ సమస్యలకు సంబంధించి డీఎస్పీకి భద్రత మెరుగుపరుచాలని ఆదేశాలు ఇచ్చారు. జూడాలు బాధిత మహిళకు దోషులను కఠినంగా శిక్షించి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, కేంద్రం రక్షణ చట్టం అమలు చేసేవరకు దీక్షని విరమించమని జూనియర్ డాక్టర్లు తేల్చిచెప్పారు. కార్యక్రమంలో జూనియర్ డాక్టర్లు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో జెర్సీ ఆవులు మృతి

నవతెలంగాణ-నల్లబెల్లి



మండలంలోని అర్షనపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో పాడి (జెర్సీ ఆవులు) మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. మండలంలోని కన్నరావుపేట గ్రామా నికి చెందిన యువ రైతు పల్నాటి మూర్తి తన పాడి గేదెలతో వచ్చిన పాలతో జీవనాన్ని కొనసాగించే వారు. విద్యుత్ ఘాతంతో పాడి గేదెలు మృతి చెందగా జీవనాధారం కోల్పోయామని ఆవులపై పడి ఏడుస్తూ కన్నీటి పర్యంతం అయ్యారు. బాధితుని కథనం ప్రకారం గ్రామ శివారుతో పాటు అర్షణపల్లి శివారులో రోజు మేత కోసం ఆవులను తీసుకెళ్లే వారు ప్రమాదవశాస్తూ విద్యుత్ తీగలు ఆవులపై పడడంతో అక్కడికక్కడే మృతి చెందాయని అన్నారు. సుమారు ఆవుల విలువ 1,60,000 ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే సంబంధిత శాఖ ద్వారా నష్టపరిహారం చెల్లించడంతో పాటు తనకు న్యాయం జరిగేలా చూడాలని రైతు ప్రభుత్వాన్ని కోరారు.

రోడ్డుపై గుంతలను పూడ్చిన స్థానికులు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని అన్నారం షరీఫ్ నుండి పర్వతగిరి వెళ్లే మార్గంలో దర్గా సమీపంలో రోడ్డుపై గుంతలను ఎవరు స్థానికులే సోమవారం పూడ్చారు. ఈ గుంతల్లో చాలా మంది పడిపోయి గాయాలపాలవుతుండగా అధికారులు, ప్రజా ప్రతినిధులెవరూ పట్టించుకోకపోవడంతో స్థానికులే స్పందించి గుంతలను పూడ్చారు. కనీసం గ్రామ పంచాయతీ, ఆర్‌అండ్‌బీ అధికారులు పట్టించుకోక పోవడంతో వారి తీరుపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

నవతెలంగాణ-రాయపర్తి

కాల గర్భంలో కనుమరుగవుతున్న చిత్రాలకు సజీవ సాక్షాన్ని అందించేది



ఫోటోగ్రఫీ మాత్రమే అని ఫోటో, వీడియోగ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షుడు పొగులకొండ అశోక్ అన్నారు. సోమ వారం 185వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఫోటోగ్రఫీ పితమహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ ఒక్క క్లిక్‌తో ఎన్నో భావాలను బాహ్య ప్రపంచానికి తెలియజేసే అద్భుతమైన శక్తి ఒక్క ఫొటోగ్రఫీకే ఉందన్నారు. ప్రతీ క్షణాన్ని మన కళ్లెదుట చెదరని జ్ఞాపకంగా నిలిపి ఉంచేది ఫొటో మాత్రమే అని వ్యాఖ్యానించారు. మాటల్లో చెప్పలేని వంద భావాలు ఒక్క ఫోటోతో పలికించగలమనేది అక్షరసత్యం అన్నారు. టెక్నాలజీ పరంగా స్మార్ట్ ఫోన్లు రావడంతో ఫోటోగ్రఫీ వ్యవస్థ కొంత మసకబారిది అనేది వాస్తవం అన్నారు. ప్రభుత్వాలు ఫోటోగ్రాఫర్లకు చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బూర్గు నవీన్ గౌడ్, ఆకారుపు విష్ణు, మొరపోజు రాజశేఖర్,గాజుల రాజు, పాము భరత్, గోరంట్ల ప్రభాకర్, గజవెల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-చెన్నారావుపేట

పాత ముగ్దుంపురం గ్రామంలో బాధితులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్



చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఇదే గ్రామానికి చెందిన గాండ్ల ప్రదీప్, కట్టురి మంజుల, కొండపర్తి దివ్య జ్యోతి, నాంపల్లి సంపత్‌లకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కింద మొత్తం రూ.70 వేల500 చెక్కులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహాయ సహకారాలతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా చెక్కులు మంజూరు కావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ననుమాస వీరస్వామి, మాజీ ఉపసర్పంచ్ ననుమాస కర్ణాకర్, కాంగ్రెస్ నాయకులు పోలెపల్లి బిక్షపతి, అలువాల శీను, శంకేశి రంజిత్ కుమార్, యూత్ గ్రామ అధ్యక్షులు గాండ్ల రాజేందర్, వల్ల ఉప్పలయ్య, కొండపర్తి గంగాధర్, మాదాసి సునీల్, మాదాసి రమేష్, పఠాన్ యాకుబ్ పాల్గొన్నారు.

గుండెపోటుతో బాలుడు మృతి

నవతెలంగాణ-చెన్నారావుపేట



గుండెపోటుతో బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలోని తిమ్మారాయిని పహాడ్ గ్రామంలో సోమవారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. ఇదే గ్రామానికి చెందిన పూదోట రవికుమార్-సుజాత దంపతుల కుమారుడు అక్షిత్ (10) పెద్ద పెండ్యాలలోని మరియ రాణి పాఠశాలలో 4వ తరగతి చదువుతున్నాడు. ఆదివారం సెలవు దినం కావడంతో తిమరాయిని పహాడ్ గ్రామంలోని ఇంటికి వచ్చాడు. రాత్రి 9:45 గంటల సమయంలో గుండెపోటుకు గురయ్యాడు. వెంటనే కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం హనుమకొండలోని శ్రీచక్ర ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అప్పటికే గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు దవీకరించినట్లు తెలిపారు.

పెండింగ్ రైల్వే ప్రాజెక్టులను పూర్తి చేయాలి

దక్షిణ మధ్య రైల్వే జీఎంను కలిసిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌ను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమావేశం అయ్యారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులను పూర్తి చేయాలని జీఎంకు వినతిపత్రం అందజేశారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని అనేక రైల్వే పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని సత్వరమే పూర్తి చేయాలని వారు కోరారు. కాజీపేట, వరంగల్ స్టేషన్లు రెండూ భారతీయ రైల్వేలో చాలా ముఖ్యమైన స్టేషన్లు, అవి రైల్వేలోని ఉత్తర, దక్షిణ భారతదేశ భాగాలను కలిపే బహుళ దిశల రైలు ట్రాఫిక్‌తో వ్యవహరిస్తాయని వారు పేర్కొన్నారు. ప్రధానంగ కాజీపేట స్టేషన్ అభివృద్ధిలో భాగంగా అదనపు ప్లాట్ ఫారమ్‌లు ఏర్పాటు చేయాలని కోరారు. వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్లలో ప్రజల రాకపోకల దష్ట్యా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, ఎస్కలేటర్లతో కూడిన మరో రెండు ప్లాట్‌ఫారమ్‌లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసారు. కాజీపేట టౌన్ స్టేషన్‌ను పూర్తి స్థాయి స్టాపింగ్ స్టేషన్‌గా మార్చేందుకు కృషి చేయాలని అభ్యర్థించారు.

కాజీపేటలో 3000మందికి పైగా రైల్వే ఉద్యోగులు, వైద్య సహాయం అవసరమయ్యే రిటైర్డ్ ఉద్యోగస్తులు సమాన సంఖ్యలో ఉన్నారని, వారఅందరి కోసం కాజీపేటలో రైల్వే సబ్-డివిజనల్ హాస్పిటల్ అభివద్ధి చేయడంతో పాటు అదనపు సిబ్బంది, అదనపు సౌకర్యాలు, నిపుణులైన వైద్యులతో పూర్తిస్థాయి సబ్ డివిజనల్ ఆసుపత్రిని ప్రారంభించేందుకు మరిన్ని నిధులు కేటా యిం చాలని, ఈ అభివృద్ధి కార్యకలాపాలను వేగ వంతం చేయాలని కోరారు. రైల్వే జనరల్ ఇన్ స్టిట్యూట్, ఉద్యోగుల రిక్రియేషన్ క్లబ్ కొత్త భవనం ఏర్పాటుతో పాటు కమ్యూనిటీ హాల్ అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ రెవెన్యూ డివిజనల్ హెడ్‌క్వార్టర్స్‌లో అనేక డివిజన్ స్థాయి ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయని ఇక్కడ నుండి అధిక సంఖ్యలో అధికారులు హైదరాబాద్, విజయ వాడలకు వెళతారు. ఈ రైల్వే స్టేషన్ చుట్టూ దాదాపు 60 గ్రామాలు ఉన్నాయని, ప్రజలు, ముఖ్యంగా వ్యాపారవేత్తలు హైదరాబాద్, తిరుపతికి తరచుగా ప్రయాణిస్తుంటారు. దీనిని పరిశీలించి, పద్మావతి ఎక్స్‌ప్రెస్‌ను స్టేషన్‌ఘన్‌పూర్‌లో రెగ్యులర్‌గా ఆగేలా చూడాలని కోరారు.

నష్కల్ నుండి హసన్ పర్తి, నష్కల్ నుండి చింతలపల్లి వరకు రెండు మార్గాల్లో రైల్వే బైపాస్ లైన్‌లను నిర్మించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని, మరోవైపు వరంగల్ పట్టణ ప్రాంతం గుండా వెళ్లే రైల్వే బైపాస్ మార్గం వలన పట్టణాభివద్ధికి అడ్డంకిగా మారే ప్రమాదం ఉందని జీఎం గారికి దష్టికి తీసుకువెళ్లి, దీనికి ప్రత్యామ్నాయంగా అలైన్‌మెంట్‌లో మార్పుచేసి మరో మార్గములో రైల్వేలైన్ ను ఏర్పాటు చేయాలని కోరారు. దక్షిణ మధ్య రైల్వేలో మరో డివిజన్ ఉండేలా కాజీపేట డివిజన్‌ను ఏర్పాటు చేయడంలో అన్ని సమర్థన మరియు ప్రయోజనం ఉందని, ఈ అంశాన్ని పరిశీలించి కాజీపేటలో కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటు చెయాలని కోరారు. అనంతరం రైల్వే సబ్ డివిజన్ హాస్పిటల్ ఏర్పాటుపై సానుకూలంగా స్పందించిన జీఎం ఆస్పత్రి అభివృద్ధి పనుల కోసం రూ.1.75కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కాజీపేట రైల్వే స్టేషన్‌లో అదనపు ఫ్లాట్ ఫారంల ఏర్పాటు విషయంలో సానుకూలంగా స్పందించిన జీఎం త్వరలో అదనపు ఫ్లాట్ ఫారమ్‌ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంటామన్నారు. కాజీపేట టౌన్ స్టేషన్ వెయిటింగ్ హాల్ టాయిలెట్స్ నిర్మాణ పనులు చేపడతామని జీఎం తెలిపారు. కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని రైల్వే బోర్డుకు అందజేయడం జరిగిందని, రైల్వే బోర్డు నిర్ణయం మేరకు త్వరలోనే డివిజన్ ఏర్పాటుకు చర్యలు చేపడతమన్నారు. పద్మావతి ఎక్స్‌ప్రెస్‌ను స్టేషన్ ఘన్‌పూర్‌లో రెగ్యులర్‌గా ఆగేలా ప్రతిపాదనను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. విషయాలపై సమీక్షించి, తక్షణ చర్యలు చేపడతామని జీఎం హామీ ఇచ్చారని, తన అభ్యర్థనలపై రైల్వే జీఎం సానుకూలంగా స్పందించినందుకు వరంగల్ ఎంపీ కడియం కావ్య,కడియం శ్రీహరి ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వాస్పత్రిలో కనీస సౌకర్యాలు కరువు

-ఇబ్బందులు పడుతున్న రోగులు
-చోద్యం చూస్తున్న వైద్యాధికారులు

నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ఆస్పత్రి(పాత భవనంలో) కనీస సౌకర్యాలు లేక రోగులు పలు ఇబ్బందులు పడుతున్నారు. ఓ దిక్కు సీజనల్, డెంగ్యూ వ్యాధులతో ఆస్పత్రిలో చేరుతున్న రోగులు ఆసుపత్రిలో అడ్మిట్ అవుతున్న సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు చోద్యం చూస్తున్నారు. రోగులకు ట్రీట్మెంట్ ఇస్తున్న గదిలో కనీసం ఫ్యాన్లు కూడా లేవు. దీంతో ఉక్కపోతతో రోగులు అల్లాడుతున్నారు. ఇంతటితో కాదు కనీసం బెడ్డు మీద దుప్పటి కూడా లేని దుస్థితి ఈ ఆసుపత్రిలో దాపురించింది. ఇక చేసేదేమీ లేక రోగులు తన వెంట తెచ్చుకున్న టవల్ నే బెడ్ షీట్‌గా మార్చుకుని సరిపుచ్చుకుంటున్న వైనం. ఇదిలా వుండగా ఆస్పత్రిలో రోగానికి సంబంధించిన మందులు, ఇంజెక్షన్ల కొరత అధికంగా వుంది. ఓపీ చిట్టీలో డాక్టర్ రాసిన మందులు ఆస్పత్రి ఫార్మసీలో లభించడం లేదని రోగులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా మందులు లేకుండా డాక్టర్లు ఎందుకు ప్రిస్క్రిప్షన్ ఎందుకు రాస్తున్నారని డాక్టర్లపై, ఆస్పత్రి నిర్వాహకులపై రోగుల బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిలో పలు సమస్యలు ఉన్నాయని, స్థానిక ఎమ్మెల్యే నాగరాజు ఈ ఆస్పత్రిని వెంటనే సందర్శించి, రోగులతో మాట్లాడి వారి వారి సమస్యలను, ఇబ్బందులను తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడితే సమస్య పరిష్కారం అవుతుందని స్థానిక ప్రజలు పలువురు కోరుతున్నారు.

'కంటి వెలుగు' సద్వినియోగం సంతోషకరం

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయంలో శంకర నేత్రాలయ కంటి వైద్యశాల, నాట్య జ్యోతి కూచిపూడి డ్యాన్స్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పొర చికిత్స శిబిరం వారి సహకారంతో గత పది రోజులుగా పేద ప్రజలకు అందిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవడం సంతోషకరమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు చేస్తూ వారికి కంటి ఆపరేషన్లు చేయించి అద్దాలు అందించి కంటి సమస్యలను తీర్చి క్యాంపు ముగించుకుంటున్న సందర్భంగా సోమవారం ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని డాక్టర్లకు, సహకరించిన సిబ్బందికి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడారు. వర్ధన్నపేట పట్టణ ప్రజలందరూ ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం సద్వినిచేసుకోవడం ఆనందకరమన్నారు. వర్ధన్నపేట మండల కేంద్రంలో ప్రజలకు అందుబాటులోకి తీసు కొని వచ్చి వారి కంటి సమస్యలను తీర్చినందుకు డాక్టర్లకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ, మాజీ ఎమ్మెల్యే టి రాజేశ్వరరావు, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ కాళీప్రసాద్, రిటైర్డ్ ప్రొఫెసర్ పాండు రంగారావు, క్యాంపు ఆర్గనైజర్ రోటరీ క్లబ్ మెంబర్ కోరె చంద్రమౌళి, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్‌రావు, వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆబిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
ప్రజావాణిలో ఫిర్యాదుల స్వీకరణ

నవతెలంగాణ-ములుగు



అధికారులు ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్‌జీతో కలసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్‌కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ కార్యాలయాలకు సంబంధించిన 05దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం అంశంపై శాఖలు, మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి మండలంలో పెండింగ్లో ఉన్న సమస్యలు, వాటికి గల కారణాలు, పరిష్కరించేందుకు సిద్ధం చేసుకున్న ప్రణాళిక వివరాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ దరఖాస్తుల పై ప్రత్యేక దష్టి సారించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో డీఎంఅండ్‌హెచ్‌ఓ అప్పయ్య, డిసిఓ సర్దార్‌సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి 'కొండా' జన్మదిన వేడుకలు

- మున్సిపల్ సిబ్బందికి చీరల పంపిణీ

నవతెలంగాణ కాశిబుగ్గ



రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలను సోమవారం కాశిబుగ్గ జంక్షన్‌లో గోపాల నవీన్‌రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ శానిటేషన్ మహిళ సిబ్బందికి చీరలు చేసి, మహా అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వరంగల్ ఏసిపి నందిరాం నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ ఆయుబ్, ఇంతేజార్‌గంజ్, మిల్స్ కాలనీ సిఐలు శివకుమార్, మల్లయ్య కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

పల్లకొండ ఆధ్వర్యంలో...

కాంగ్రెస్ పార్టీయువజన విభాగం నాయకుడు, అడ్వకేట్ పల్లకొండ హరికుమార్ ఆధ్వర్యంలో సోమవారం మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటోనగర్ లోని అంధుల పాఠశాలలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.

మహతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

మహతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి నట్లు కాంగ్రెస్ సోషల్ మీడియా వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ సోమా లక్ష్మి తెలిపారు. ఈసందర్భంగా కాశిబుగ్గలోని మదర్ తెరిసా అనాథ ఆశ్రమంలో కేక్ కట్ చేసి పండ్లుపంపిణీ చేశారు. మంత్రి జన్మదిన సందర్భంగా సుమారు వందమందికి అన్నదానం చేసినట్లు లక్ష్మీ తెలిపారు.

37వ డివిజన్‌లో..

గ్రేటర్ వరంగల్ 37వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్, డివిజన్ అధ్యక్షుడు దూడయ్యల ఆధ్వర్యంలో సోమవారం మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ నాయకుడు గోపాల నవీన్ రాజ్ కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరన్న, చందర్, శ్రీనివాస్, రాంబాబు, కేశవరాజు, షబ్బీర్ పాల్గొన్నారు.

అన్నా చెల్లెలు అనుబంధాన్ని తెలిపే ప్రత్యేక పండగ రక్షాబంధన్

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
ఎకో ఫ్రెండ్లీ రాఖీలను ఉపయోగించాలి

నవతెలంగాణ-ములుగు

అన్నా చెల్లెలు అనుబంధాన్ని తెలిపే ప్రత్యేక పండగ రక్షాబంధన్ అని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. సోమవారం జిల్లా బాలల



పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాలసదనం బాలలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక రక్షాబంధన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలలు కలెక్టర్‌కు ఆడపిల్లను రక్షిద్దాం, ఆడపిల్లను చదివిద్దాం అనే శీర్షికతో ఉన్న రాఖీలను కట్టారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ దేశమంతటా అన్నా చెల్లెలు అందరూ అత్యంత ప్రేమ ఆప్యాయతలతో జరుపుకునే గొప్ప పండగ రక్షాబంధన్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని జేఎం స్వర్ణలత లేనిన, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె.ఓంకార్, బాలసదనం సూపరిండెంట్ సుమతి మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులు బాలసదనం బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

అభ్యుదయ కాలనీలో రామాలయ నిర్మాణం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పసర గ్రామపంచాయతీ పరిధిలోని అభ్యుదయ కాలనీలో సోమవారం రామాలయ నిర్మాణ క్రమంలో ముందుగా సింహద్వారా



ప్రతిష్ఠ పూజలు నిర్వహించి గర్భగుడి దర్వాజను నెలకొల్పారు. ఈ రామాలయం రాంపూర్ గ్రామ రామాలయంగా ఎల్లప్పుడూ పూజా కార్యక్రమాలు నిర్వ హించుటకు రాంపూర్‌లోని అన్ని ప్రాంతాల వారికి అన్ని రకముల స్వేచ్ఛ ఉంటుందని అందరు ఏకాభిప్రాయంతో నిర్ణయించుకున్నారు. ఈ ఆలయ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పీసీసీ సభ్యుడు పైడాకుల అశోక్ పెద్దమొత్తంలో ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో పసరా, రాంపూర్, అభ్యుదయ కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులకు ఆశ్రయం ఇవ్వొద్దు

నవతెలంగాణ-వాజేడు

మండలం కష్టాపురం గ్రామంలో సోమవారం ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా



ఏఎస్పీ గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా అనుమానిత, అపరిచిత వ్యక్తుల సంచరిస్తే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, అసాంఘిక శక్తులకు సహకరించవద్దని సూచించారు. యువకులు గంజాయికి బానిస కావద్దని, నిషేధిత గుడుంబా ఎవరు తయారు చేయకూడదని హెచ్చరించారు. కార్యక్రమంలో వెంకటాపురం సిఐ బండారి కుమార్, వాజేడు సిఆర్పిఫ్ బెటాలియన్ కమాండర్ సతీష్, పేరూరు, వాజేడు ఎస్ఐలు కష్ణప్రసాద్, హరీష్, సివిల్, సిఆర్పిఫ్ బలగాలు పాల్గొన్నాయి.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకం

నవతెలంగాణ-వెంకటాపురం



నేరాల నియంత్రణ కోసం సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయని ఎస్సై కె.తిరుపతిరావు అన్నారు. ఏజన్సీ మారుమూల అటవీ ప్రాంతాలైన కొండాపురం, సురవీడు, సురవీడు కాలనీ, విజయ పురకాలనీ, ఎదిరా యాకన్నగూడెం, ఒంటచింతగూడెం గ్రామాల్లో సోమవారం 12సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. రానున్న రోజుల్లో వెంకటాపురం స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రజల సహకారంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

ఎమ్మెల్యే దొంతికి వెండి రాఖీ కట్టిన మాజీ జెడ్పీటీసీ

నవతెలంగాణ-నెక్కొండ



రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మాజీ జెడ్పిటీసీ బక్కి కవిత అశోక్ వెండి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డికి మాజీ జెడ్పిటిసి కవిత రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ జెడ్పిటిసి కవిత, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ నెక్కొండ మండల ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వైద్యాధికారి డాక్టర్ సరోజ

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో నేడు మంగళవారం రోజున ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సరోజ అన్నారు. ఈ అవకాశం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. క్యాంప్‌కు ప్రత్యేకంగా జనరల్ పిజిషి యన్, జనరల్ సర్జన్, ఆర్థోపెడిక్, ఈ ఎన్ టి, చిన్న పిల్లల వైద్య నిపుణులు, స్త్రీల వైద్య నిపుణులతో కూడిన వైద్య నిపుణుల బందం వస్తున్నందున మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన వారు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్న వచ్చి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విద్యుత్ మోటార్ దొంగల అరెస్ట్

నవతెలంగాణ-శాయంపేట

వ్యవసాయ బావుల వద్ద బిగించిన విద్యుత్ మోటార్లను, సాయి దత్త క్రషర్‌లో కాపర్‌వైర్‌ను దొంగిలించిన ఐదుగురు దొంగలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై సిహెచ్.ప్రమోద్ కుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండలంలోని జోగంపల్లిగ్రామ రైతులు పంట పొలాలకు సాగునీరు అందించడానికి కెనాల్‌లో విద్యుత్‌మోటార్లను బిగించగా గుర్తుతెలియని వ్యక్తులు మోటార్లను ఎత్తుకొని వెళ్లారు. మాందారిపేట గుట్టలలోని సాయిదత్త క్రషర్‌లో కాపర్‌వైర్ దొంగతనం జరిగింది. ఈ రెండు ఘటనపై బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దొంగలను పట్టుకోవడానికి పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో ఆటోలో ఐదుగురు వ్యక్తులు వెళుతూ పెట్రోలింగ్ వాహనాన్ని చూసి ఆటోను వెనక్కి తిప్పుకొని పారిపోతుండగా పోలీసులు వెంబడించి పట్టుకుని విచారించినట్లు తెలిపారు. ఆటోలో 4 ఎలక్ట్రికల్ మోటార్లు, 10 కిలోల కాపర్ వైరు, ఇనుప సామాగ్రి ఉండడంతో, వారిని విచారించగా నేరం ఒప్పుకున్నట్లు తెలిపారు.

పెద్దకోడపాకకు చెందిన ఆటోడ్రైవర్ గోవిందు వెంకటేష్, మంద భద్రయ్య, వేల్లంపల్లికి చెందిన కేదారి దుర్గాభవాని, కుంభం అరుణ, కండెల లక్ష్మీలపై కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా జడ్జి 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్ఐ ప్రమోద్ కుమార్ తెలిపారు.

ఫోటో జర్నలిస్టు రమేష్‌కు అవార్డు

నవతెలంగాణ-ఆత్మకూరు



సోమవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఐఅండ్ఆర్ ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీపోటీల్లో మండలంలోని కటాక్షపూర్‌కు చెందిన కుడుతాల రమేష్‌కు రాష్ట్రస్థాయి మూడవ బహుమతి రాగా సోమవారం హైదరాబాద్‌లోని గ్రీన్‌పార్క్ హోటల్‌లో రమేష్‌కు ఈ అవార్డును రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాసరెడ్డి, సమాచార శాఖ కమిషనర్ హనుమంతరావుల చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. పలువురు రమేష్‌ను అభినందించారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ ఫోటో జర్నలిస్టు అవార్డును అందుకున్న గోకారపు శ్యాంకుమార్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం హైదరాబాద్ గ్రీన్‌పార్క్ హోటల్‌లో రాష్ట్ర స్థాయి ఉత్తమ ఛాయ చిత్రకారుని అవార్డు రాష్ట్ర రెవెన్యూ సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రెస్ అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాసరెడ్డి, సమాచార శాఖ కమిషనర్ హనుమంతరావు చేతుల మీదుగా ఫోటో జర్నలిస్టు గోకారపు శ్యాంకుమార్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా శ్యాంకుమార్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ఉత్తమ ఫోటోగ్రాఫర్ అవార్డు అందుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.

ఫోటోలతోనే మధుర స్మృతులు పదిలం

నవతెలంగాణ-శాయంపేట



ఫోటో వీడియోలతోనే మధురస్మృతులు పదిలంగా ఉంటాయని వెలుగు ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు నిమ్మల సాంబమూర్తి అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ 185వ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలో వెలుగు ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన జెండాను ఎగరవేశారు. ముందుగా ఫోటోగ్రఫీ పితామహుడు డ్యాగురే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. పండ్లుపంపిణీ చేశారు. అనంతరం ఫోటోగ్రఫీ విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొత్తపల్లి శ్రీకాంత్, గౌరవాధ్యక్షులు పైడిమల్ల సుధాకర్, ప్రధాన కార్యదర్శి మౌటం రవి, కోశాధికారి గుండేటి కమలాకర్, ప్రచార కార్యదర్శి రాజు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులో సోదరుడికి రాఖీ కట్టిన ఆడపడుచు





నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న పోకల కృష్ణమూర్తికి రక్షాబంధన్ పర్వదినం రోజు సెలవు ఇవ్వకపోవడంతో అతని సోదరి ముక్క సరస్వతి ఫోన్లో సమాచారం తెలుసుకొని మండలంలోని పెద్దకొడపాక క్రాస్ వద్ద సోదరుడు వచ్చే బస్సు కోసం నిరీక్షించి ఎట్టకేలకు ఆర్టీసీ బస్సులోనే సోదరుడికి రాఖీ కట్టి, స్వీట్ తినిపించి తన ప్రేమను వ్యక్తపరిచింది. మండలంలోని పెద్దకోడపాక గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు అమ్మ అశోక్ సోమవారం పొలం పనులు చేస్తుండగా పొలంగట్టు పైనే అతని ఆడపడుచులు రాఖీ కట్టి స్వీట్లు తినిపించారు. మండల పరిధిలోని 24 గ్రామాలలో రక్షాబంధన్ పర్వదినాన్ని ఆడపడుచులు ఘనంగా నిర్వహించుకున్నారు. సుదూర ప్రాంతాల నుండి ఆడపడుచులు తమ సోదరుల ఇంటికి వచ్చి రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించి తమకు రక్షగా నిలబడాలని ప్రేమను వ్యక్తం చేశారు. రక్షాబంధన్‌తో గ్రామాల్లో సందడి నెలకొంది.

జోరుగా రాఖీల విక్రయాలు

మండల పరిధిలోని గ్రామాలలో రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని కిరాణా షాపులలో, ప్రధాన కూడళ్లలో జోరుగా రాఖీలను విక్రయించారు. రాఖీలతో పాటు రెడీమేడ్ స్వీట్స్ ప్యాకెట్లను విక్రయాలు చేపట్టారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో, మాందారిపేట స్టేజి వద్ద వ్యాపారులు ప్రత్యేకంగా టెంట్లు వేసి రాఖీల, స్వీట్ల విక్రయాలు చేపట్టారు. ఆర్టీసీ బస్సులలో దిగిన ఆడపడుచులు రాఖీలు, స్వీట్లు కొనుగోలు చేశారు. ఏ ప్రాంతంలో చూసిన రాఖీల విక్రయాలు జోరుగా కొనసాగాయి.

చేనేత సొసైటీలో జంజిరాల పౌర్ణమి వేడుకలు

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలోని చేనేత సొసైటీలో సోమవారం రాఖీపౌర్ణమిని పురస్కరించుకొని జంజిరాల పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పద్మ బ్రాహ్మణులు చిందం కరుణాకర్ ముందుగా గణపతి పూజ, గాయత్రిమాత పూజచేసి చేనేత కార్మికులకు, పద్మశాలి కులస్తులకు సామూహిక యజ్ఞోపవీతధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మామిడి శంకర్ లింగం, డైరెక్టర్లు దిడ్డి ప్రభాకర్, దాసరి సమ్మయ్య, బూర లక్ష్మీనారాయణ, రంగు ఆనందం, మేనేజర్ మామిడి రాము, కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లు బాసాని సూర్యప్రకాష్, సామల బిక్షపతి, భక్తులు పాల్గొన్నారు.

ఆనందోత్సవాలతో రాఖీ పండుగ వేడుకలు

నవతెలంగాణ-దామెర

అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ఆప్యాయతకు అనురాగాలకు ప్రతీక రక్షబంధన్ రాఖీ పౌర్ణమి మండలంలోని అన్ని గ్రామాలలో ఊరుగొండ, దామెర, ఒగ్లాపూర్, వెంకటాపూర్, సింగరాజుపల్లి, పసరుగొండ మొదలైన అన్ని గ్రామాలలో ఇంటి ఆడపడుచులు సుదూర ప్రాంతాల నుండి కూడా వచ్చి తమ సోదరులకు రాఖీలుకట్టి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాఖీలకు చాలా డిమాండ్ ఏర్పడినది.

పోలీస్ కమిషనర్‌కు రాఖీ కట్టిన మహిళా సిబ్బంది

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



రాఖీపౌర్ణమి పండుగ సందర్భంగా పోలీస్ కమిషనరేట్‌లో విధులు మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది సోమవారం కార్యాలయానికి చేరుకొని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా రాఖీలను కట్టి మిఠాయిలను అందించి పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు.

తహశీల్దార్, డీటీలకు రాఖీలు కట్టిన బీఎల్‌ఓలు

నవతెలంగాణ-నడికూడ



మండలంలో అంగరంగ వైభవంగా రాఖీ వేడుకలు నిర్వహించారు. అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక ఈ రక్షాబంధన్ అని తహశీల్దార్ నాగరాజు, డీటీ సత్యనారాయణలు అన్నారు. మహిళలు తమ పుట్టింటికి వచ్చి అన్నదమ్ములు కలకాలం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. నడికూడ మండల కేంద్రంలోని తహసిల్దార్ నాగరాజు, డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణలకు బిఎల్ వోలు నారగాని అనిత, దుప్పటి సంపూర్ణ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో స్వీట్ హౌస్ లు, రాఖీ షాపులు రద్దీగా మారాయి. అక్క చెల్లెళ్లతో గ్రామాలు సందడిగా మారాయి.

టీజీ ఐపాస్ పెండింగ్ దరఖాస్తులకు అనుమతులు జారీ చేయండి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-సుబేదారి

టిజి ఐపాస్ పథకంలో భాగంగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు త్వరగా అనుమతులు జారీ చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం లో జరిగిన జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ టీ-ప్రైడ్ పథకంలో భాగంగా 15మంది ఎస్సీ,ఎస్టీ లబ్ధిదారులకు అనుమతులు మంజూరు చేయడంతోపాటు వీరికి రూ.46.49 లక్షల సబ్సిడీ మంజూరు చేసినట్లు తెలిపారు. టీజీ ఐపాస్ పథకంలో భాగంగా మంజూరు కొరకు 43 యూనిట్లు 71అనుమతుల కొరకు దరఖాస్తు చేసుకున్నారని వాటిలో 51అనుమతులు వచ్చాయని ఈ యూనిట్లు రూ.40.22 కోట్లతో ఏర్పాటు చేయడానికి అనుమతులు మంజూరు చేసినట్లు ఈ యూనిట్ల ద్వారా 480 మందికి ఉపాధి కల్పించబడిందని తెలిపారు. అనంతరం ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 18 రకాలైన కులవృత్తులు అంటే స్వయం ఉపాధిగా తమ తమవృత్తిలో చేతిపనిముట్లు ఉపయోగిస్తూ జీవించే వడ్రంగి పనులవారు, ఇనుప పనిముట్లు చేసే కమ్మరి, కంసాలి వారు చర్మకార వృత్తిలోని మోచీలు, వీధుల్లో తిరుగుతూ తాళాలు ఇతర మరమ్మత్తులు చేసేవారు, బీట కమ్మరి, బంగారు వెండి తయారు చేసే అవశలవారు, కుండలు చేసే కుమ్మరి, బుట్టలల్లే మేదరి వారు, ఇంటి నిర్మాణ పనుల్లో ఉండే ఉప్పరి వారు, పౌర కలు, తట్టలు చేసే ఎరుకలి వారు, బొమ్మలు చేసేవారు, చాకలి, మంగలి, పూలల్లేవారు, దర్జీ ఇంకా చేపలుపట్టే బెస్తవారు ఇలా మొత్తం 18 కులవృత్తుల వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. జిల్లా పంచాయతీ, మెప్మా మున్సిపల్ అధికారులు ఈ పథకంపై ప్రజలలో అవగాహన కల్పించాలని సూచించారు.

గ్రామాలలోని అర్హులైన వారందరూ సిఎస్సి కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం నవీన్‌కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అత్యాచార నిందితులను వెంటనే ఉరితీయాలి





- సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు యాస బాబు



నవతెలంగాణ-సుబేదారి

ట్రైనీ డాక్టర్ పైన అత్యాచారానికి పాల్పడిన నిందితులను వెంటనే ఉరితీయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు యాస బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కలకత్తా నగరంలో ట్రైనీ డాక్టర్‌పైన జరిగిన దారుణ అవాంఛనీయ సంఘటనలు పునరావృతం కాకుండా మహిళలు పనిచేస్తున్న ప్రాంతాల్లో వారికి రక్షణగా ఉండాలని ఆయన అన్నారు. ఘటనకు బాధ్యులైన అత్యాచార నిందితులను వెంటనే ఉరితీయాలని డిమాండ్ చేస్తూ 50వ డివిజన్ జులైవాడ జంక్షన్‌లో పారిశుద్ధ్య కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని అదేవిధంగా ఆ నరహంతకులకు ఎంతటి వారైనా వారిని గుర్తించి వెంటనే ఉరిశిక్ష అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు, మహిళా కార్మికులు పార్వతి, రజిత, ఎలీషా, సంపూర్ణ, లక్ష్మి, కమిటీ సభ్యులు పరమేష్, ఏలియా, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో క్యాండిల్స్ ర్యాలీ

హనుమకొండ చౌరస్తా : పీజీ వైద్య విద్యార్థినిపై అత్యాచారం చేసిన నరహంతకులను వెంటనే అరెస్టు చేసి మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో క్యాండిల్స్ ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ మున్సిపల్ జిల్లా అధ్యక్షులు బరుపట్ల మహేష్ మాట్లాడుతూ ఆగస్టు 9న ఒకపక్క దేశంలో అభ్యుదయ వాదులు క్విట్ఇండియా ఉద్యమ స్ఫూర్తితో 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సదస్సులు సెమినార్లు నైట్ విజిల్స్ కార్యక్రమాలు జరుపుతూ ఉంటే, మరోపక్క నరరూప రాక్షసులు, మానవమృగాలు, పీజీ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం, హత్య పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు మున్సిపల్ యూనియన్ హనుమకొండ జిల్లాకమిటీ ఆధ్వర్యంలో సోమవారం తెల్లవారుజామున 4 గంటల నుండి 6గంటల వరకు హనుమకొండలోని 53, 55, 56 మున్సిపల్ అడ్డాల టలో గోపాలపూర్ క్రాస్ జంక్షన్లో, కళ్ళు మండే జంక్షన్ లో మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు క్యాండిల్స్ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలో మున్సిపల్ సిఐటియు యూనియన్ జిల్లా నాయకులు రేణిగుంట్ల సురేష్, మూర్తి రాజు, సిఐటియు నాయకులు దామెర శ్రీను, అనిల్, కార్మికులు పాల్గొన్నారు.

ఎన్జీవోస్ కాలనీ : పీజీ వైద్య విద్యార్థినిపై అత్యాచారం చేసి హత్యచేసిన మానవ మృగాలను నరహంతకులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని క్యాండిల్స్ ర్యాలీలో సీఐటీయూ మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు టీ ఉప్పలయ్య అన్నారు. సిఐటియు మున్సిపల్ యూనియన్ కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 4 గంటల నుండి 6 గంటల వరకు కాజీపేట లోని మునిసిపల్ అడ్డాల్లో కాజీపేట సర్కిల్ ఆఫీస్ మడికొండ జంక్షన్‌లో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు క్యాండిల్స్ ప్రదర్శన నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిఐటియు మండల అధ్యక్షులు కోటేశ్వర్ , మండల కార్యదర్శి ఎర్ర నరేష్, నాయకులు సుశీల్, రవీందర్, అనిల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ విద్యార్థికి గొప్ప విజయాలు లక్ష్యం కావాలి



- ఎన్ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్‌సుబుధి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ప్రతీ విద్యార్థి గొప్ప విజయమే లక్ష్యంగా ముందుకుసాగాలని ఎన్ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్‌సుబుధి అన్నారు. ఎన్ ఐ టి వరంగల్ ఆడిటోరియంలో మొదటి సంవత్సరం బిటెక్ విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ క్యాంపస్‌లోని వారి బసను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ప్రతి విద్యార్థి గొప్ప విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం డీన్‌లు, విభాగాధిపతులు, చీఫ్‌వార్డెన్ విద్యార్థులతో మాట్లాడి సౌకర్యాలపై అవగాహనకల్పించారు. ఇన్‌స్టిట్యూట్‌లో అనుసరించే సౌకర్యాలు , విధానాలను విద్యార్థులకు పరిచయం చేయడానికి ఐదు రోజుల పాటు షెడ్యూల్ చేయబడిన ఇండక్షన్ ప్రోగ్రామ్ రేపటి నుండి ప్రతీరోజూ సాయంత్రం 4:30 నుండి 6:30 వరకు కొనసాగుతుంది అన్నారు. 22న ఆల్‌ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ నేషనల్ ఇండక్షన్ డే 5.0ను నిర్వహించి రవిశంకర్ ఆర్ట్‌ఆఫ్‌లివింగ్ విద్యార్థులను ఆన్‌లైన్‌లో ఉద్దేశించి ప్రసంగిస్తారని 23న ఆర్ట్ ఆఫ్ లివింగ్ క్యాంపస్ లో విద్యార్థులకు ఒక సెషన్‌ను నిర్వహించబడుతుందని ఐదు రోజుల ఇండక్షన్ ప్రోగ్రామ్ 24న ముగుస్తుందని అని తెలిపారు.

బిటెక్ మొదటి సంవత్సరం కార్యక్రమంలో చేరిన సుమారు 1100 మంది విద్యార్థులు ఓరియంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కేయూలో మంత్రి సురేఖ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా





కాకతీయ యూనివర్సిటీ మొదటిగేటు వద్ద పార్ట్‌టైం, లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సోల్తికిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోల్తి కిరణ్‌గౌడ్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీపై దృష్టి సారించి జిల్లా మంత్రి వర్యులుగా యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేయాలనీ కోరారు. అలాగే కాకతీయ యూనివర్సిటీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భగా యూనివర్సిటీలోని అధికారులకు బోధన బోధనేతర సిబ్బంది వివిధ ఉద్యోగ విద్యార్థి సంఘాలకు విద్యార్థిని విద్యార్థులకు అందరికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ నాయకులు కందుల శ్రీకాంత్, విప్లవ్, సంసన్, కుమార్, అరుణ్, రాహుల్, గౌతమ్, జలందర్, రాకేష్, సింహాద్రి, అస్లాం, ప్రకాష్, సురేందర్, వినయ్, ప్రవీణ్, సాయి, నరహరి, శివ, ప్రశాంత్, సురేష్ మొదలగు విద్యారిని విద్యార్థులు పాల్గొన్నారు.

శాయంపేట : రాష్ట్ర మంత్రి కొండా సురేఖ 59వ జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో మాజీ ఎంపిటిసి శంకరాచారి ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, మాజీ ఎంపిటిసి చింతల భాస్కర్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి సాదిక్, నాయకులు మారపల్లి రవీందర్, చిందం రవి, బొళ్లెపల్లి సదానందం, దామెరకొండ కొమరయ్య, మారపల్లి కట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

అన్న రక్షనే అందరికీ శ్రీరామ రక్షా

- ఎమ్మెల్యే నాయినికి రాఖీ కట్టిన సోదరీమణులు





నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాఖీ పర్వాదినాన్ని పురస్కరించుకొని హనుమకొండ లోని ప్రజా భవన్ క్యాంప్ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డికి తెలంగాణ మలిదశ ఉద్యమకారులు రహీ మున్నీసా బేగం, హనుమకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ యాదవ్, సుకన్య మేరీ, లహరి, స్రవంతి, భాగ్యలక్ష్మి, కరుణశ్రీ, సుజాత, లలిత, సుకన్య, మల్లికంభ మనో వికాస కేంద్రంలోని చిన్నారులు, ఇతర మహిళా సోదరీమణులు రాఖీ కట్టారు. ఆ భగవంతుడు ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని ప్రసాదించాలని ఎమ్మెల్యే దీవించారు.రాఖీ కట్టిన ప్రతి సోదరిమనికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నాయిని దంపతులుతమ అభిమానాన్ని చాటుతూ హనుమకొండ మల్లిఖాంబా మనోవికాస కేంద్రములో ఉండే చిన్నారులు చెవిటి, ముగ రాఖీ కట్టి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజశారు. పిల్లల యోగక్షేమలు అడిగి తెలుసుకుని, వారికీ కావలసిన వసతులను అడిగిన ఎమ్మెల్యే రాఖీ కట్టిన చిన్నారులకు చిరు కనుక అందించారు.

వరంగల్‌లో హైడ్రా ఏజెన్సీ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ మహానగరంలోని ఆక్రమణలను తొలగించడానికి ప్రజలకు మెరుగైన సేవలు అందించటానికి హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన హైడ్రా లాంటి ఒక స్వతంత్ర ఏజెన్సీని ఏర్పాటు చేయాలని ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునాహరి శేషు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేసినారు. తేలికపాటి వర్షానికి కూడా నగరంలోని లోతట్టు ప్రాంతాలు కాలనీలు వరద నీటితో మునిగిపోతున్నాయి కాబట్టి నగరంలో ఆక్రమణలను తొలగించడానికి, ఉల్లంఘనలపై చర్యలు చేపట్టడానికి, ఆస్తుల పరిరక్షణకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించటానికి వరంగల్ నగరంలో కూడా హైడ్రా లాంటి స్వతంత్ర ఏజెన్సీ ఏర్పాటుకి ప్రజాప్రతినిధులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో హైడ్రాకు రూ.200 కోట్లు కేటాయించిన విధంగానే వరంగల్ నగర అభివృద్ధికి కూడా సీఎం ప్రత్యేక సహాయ నిధికింద రూ.500 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

ఆర్టీసీకి ప్రయాణికుల తాకిడి



నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం అమలు చేయడంతో ఆర్టీసీకి ప్రయాణికుల తాకిడి ఎక్కువైంది. దీనికి తోడు సోమవారం రక్షాబంధన్ పర్వదినం కావడంతో ఆడపడుచులు తమ సోదరులకు రాఖీ కట్టడానికి సుదూర ప్రాంతాల నుండి బస్సులలో వస్తుండడంతో ప్రయాణికుల తాకిడి మరింత ఎక్కువయింది. పరకాల హనుమకొండ ప్రధాన రహదారిలోని మాందారిపేట స్టేజి వద్ద ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా పరకాల డిపో మేనేజర్ రవిచంద్ర ఆదేశాల మేరకు ఆర్టీసీ డిపో మెకానికులు ఎల్‌కె.స్వామి, సాంబయ్య, రాజ కొముర‌య్య ప్రతి బస్సును స్టేజి వద్ద ఆపించి ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా గమ్యస్థానాలకు చేర్చేలా చర్యలు చేపట్టారు. ప్రయాణికుల రద్దీని తట్టుకోవడానికి భూపాలపల్లి, పరకాల ఆర్టీసీ డిపోల నుండి హనుమకొండకు యధావిధిగా నడిచే బస్సులే కాకుండా, అదనంగా డిపోకు 10 బస్సులు చొప్పున హనుమకొండ రూట్ లో బస్సులు నడపడంతో ప్రయాణికులకు ఊరట కలిగింది. ప్రతి ఐదు నిమిషాలకు ఒక బస్సు వెళ్లేలా ఆర్టీసీ సిబ్బంది చర్యలు చేపట్టారు. పండుగ వేళలో ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపడుతున్న ఆర్టీసీ సిబ్బందికి ప్రయాణికులు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు.

మృతుని కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని నర్సక్కపల్లి గ్రామానికి చెందిన పొల్ల పోయిన సాంబయ్య గత కొన్ని రోజుల క్రితం మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు నాగూర్ల యువసేన నాయకులు వారి కుమారులు మహేందర్, నాగరాజు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు నాగూర్ల సంతోష్‌రావు, ఉపసర్పంచ్ ధర్మారావు, రైతునాయకులు వరికెల కిషన్‌రావు, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రమేష్, ముర్తల దేవేందర్, సురావు బాపురావు, వరికెల రాజు, కోడగాని రాజు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు రాఖీ కట్టిన గండ్ర జ్యోతి

నవతెలంగాణ-శాయంపేట



హైదరాబాదులోని బిఆర్ఎస్ భవన్‌లో సోమవారం రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారక రామారావుకు వరంగల్ జిల్లా మాజీ జెడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి రాఖీ కట్టి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోతు కవిత పాల్గొన్నారు.

పశుపతి ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఎల్కతుర్తి



శ్రావణ సోమవారం పురస్కరించుకొని పశుపతినాథ్ స్వామి దేవాలయం వాళ్లభాపురంలో క్రోధినామ సంవత్సరం దక్షిణ యానం వర్షఋతువున శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఉదయం 6 గంటల నుండి మహా మంగళ గణపతి పంచామృత అభిషేకం, నందీశ్వరునికి అభిషేక పూజ, శ్రీ పశుపతినాథ్ స్వామివారికి పంచామృత సహిత, రుద్రాభిషేకలు బిల్వార్చనలు, శ్రీగౌరీ అమ్మవారికి దుర్గాసూక్త విధనేనాపంచామృత సహిత అభిషేకాలు నిర్వహించి తీర్థ ప్రసాద వితరణ చేసినట్లు అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావనారుషి, విజయ, రామరావు రామదేవి , రాజేశ్వర్ రావ్, రజిత, విజయ్ స్వాతీ, సంపత్ రావు, మంజుల, రత్నాకర్ రావ్, సుశీల, కరుణాకర్ సుమా, విజయ, చైత్ర పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్ భూపాలపల్లి
మంగళవారం ఆగస్టు 20, 2024 www.navatelangana.com

అడవులను కాపాడుతూ వన్యప్రాణులను రక్షిస్తాం

అటవీ శాఖ అధికారి ఆర్ రవి

నవతెలంగాణ-మహదేవపూర్

వన్యప్రాణులను రక్షిస్తూ, అడవులను కాపాడుతామని మహాదేవపూర్ అటవీశాఖ అధికారి ఆర్ రవి అన్నారు. సోమవారం నవ తెలంగాణతో మాట్లాడుతూ అడవులను కాపాడుతూ వన్యప్రాణుల రక్షణ ధ్యేయంగా పని చేస్తామని ఆయన తెలి పారు. ఇటీవల నూత నంగా బాధ్యతలు చేప ట్టిన సందర్భంగా రవి మాట్లాడుతూ వన్య ప్రాణుల సంరక్షణకు అందరు సహకరించాలని, ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న పర్యావరణ మార్పులను దష్టిలో పెట్టుకుని, వన్యప్రాణుల మనుగడ, రక్షణ చర్యలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జీవ వైవిధ్యం, అన్ని ప్రాణుల మనుగడే సమతుల్యమైన ప్రకతికి జీవనాధారమని. అభివద్ధి పేరిట అడవులు, ఇతర జంతువుల పట్ల మనుషుల వైఖరిలో విపరీతమైన మార్పులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో వన్యప్రాణుల మనుగడపై తీవ్ర ఒత్తిడి చోటు చేసుకుంటుందని తెలిపారు. మనతో పాటు రానున్న తరాలకు కూడా నివాసయోగ్యమైన పరిసరాలు కావాలంటే అన్ని జీవరాసుల మనుగడ, సహజీవన సూత్రాన్ని కొనసాగించాలని అన్నారు. మనుషుల నిర్లక్ష్యంతో జరుగుతున్న అటవీ అగ్నిప్రమాదాలను నివారించాలని అటవీ మార్గాల్లో ప్రయాణాల్లో ప్రతి ఒక్కరూ అప్రమత్తతతో వ్యవహరించాలి. ఎండాకాలం జంతువులు, పక్షుల నీటి వసతికి వీలైనంతగా అందరూ సహకరించాలన్నారు. అటవీ నేరాల అదుపుకు, వన్యప్రాణుల వేట, స్మగ్లింగ్ నివారణకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని పిలుపునిచ్చారు. మండలంలో వన్యప్రాణుల వేట కలప స్మగ్లింగ్ లాంటివి జరిపినట్టు దష్టికి వస్తే శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



కాళేశ్వరంలో నది హారతి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండలంలోని శ్రీకాలేశ్వరం ముక్తేశ్వర దేవస్థానం ముఖ్య అర్చకులు పనకంటి ఫణీంద్రశర్మ ఆధ్వర్యంలో సోమవారం వేద పండితులు, అర్చక స్వాములు శ్రీకాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి దేవ స్థానం కాళేశ్వరం నుండి మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో, గోదావరి నది వద్దకు వెళ్లి గోదావరి నదీ హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెంట్ బుర్రి శ్రీనివాస్ గౌడు, మాజీ ధర్మకర్త శ్యాంసుందర్ దేవుడా, దేవస్థానం సిబ్బంది, కాళేశ్వరం పుర ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.



రైతులకు న్యాయం చేయబోయి...

సస్పెన్షన్‌కు గురైన సీఈవో బిక్షపతి

నవతెలంగాణ-గణపురం

అయ్యో పాపం సహకార సంఘంలో రైతుల నుండి ఐదు రూపాయలు కూడా లంచం తీసుకొని సీఈవో బిక్షపతి రైతులకు న్యాయం చేయబోయి సస్పెన్షన్‌కు గురయ్యాడు. సీఈవోగా బాధ్యతలు చేపట్టి ఐదు నెలలు కూడా కాలేదు. అనవసరంగా రైతులకు న్యాయం చేయబోయి సస్పెన్షన్ గురి కావడంతో బిక్షపతిపై సానుభూతి భారీగా పెరిగింది. పాపం సీఈఓ బిక్షపతి రైతులకు ఎదో సహాయం చేద్దాం అనుకుంటే ఉన్నా ఉద్యోగం ఉడిపోయింది అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2018 కంటే ముందు ఉన్న రుణాలు అన్నిటిని మాఫీ చేయించాలానే ఉద్దేశంతో 2019రుణాలు అని రైతుల కోసం తప్పుడు రిపోర్ట్ ఇచ్చినందుకే విచారణలో తప్పు చేశాడని విధుల నుండి తొలగించారు. ఏదిఏమైనా సీఈవో బిక్షపతి సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని రైతులు మొర పెట్టుకుంటున్నారు.

పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయాలి

నవతెలంగాణ-టేకుమట్ల

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ తనపై చేసిన ఆరోపణలు నిరూపించకుంటే అతని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవికి, కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు దేశెట్టి గోపాల్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సతీష్ ఆదివారం తన గ్రామమైన కుందనపల్లిలో కొంతమందితో కలిసి తనపై నిర్ధారణ లేని మాటలు మాట్లాడటం బాధాకరమన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుని పేరు ప్రస్తావించే స్థాయి అతనికి లేదన్నారు. తను ఏ కాంట్రాక్టర్ ను, ఏ ప్రజా ప్రతినిధుల దగ్గర డబ్బులు తీసుకోలేదని, తీసుకున్నట్టు అతడు నిరూపించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు గుర్రపు నాగరాజు, బండారి సమ్మయ్య, కిషన్ మోర్చా మండల నాయకులు నాంసాని రమేష్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు కుమార్, మండల నాయకులు మహేందర్, రమేష్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

కేటీపీపీలో నిలిచిపోయిన విద్యుత్ ఉత్పత్తి

నవతెలంగాణ-గణపురం

కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం మొదటి దశ 500 మెగావాట్ల ప్లాంట్ లో సోమవారం సాయంత్రం సాంకేతిక లోపంతో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. బాయిలర్ ట్యూబులు లీకేజీ కావడంతో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయినట్లు తెలిసింది. కాగా జెన్‌కో అధికారులు సాంకేతిక లోపాన్ని సరి చేసేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.

కొండా సురేఖ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

కొండ యువసేన అధ్యక్షుడు గజవెల్లి అర్జున్ ఆధ్వర్యంలో తెలంగాణ అటవీ మరియు దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖ జన్మదిన వేడుకలు సోమవారం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ కూడలి లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొండ యువసేన నాయకులు ఆంగోతి తిరుపతి, కుమార్ యాదవ్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

దేవుళ్ల సాక్షిగా కాంగ్రెస్ ప్రభుత్వం..

రైతాంగాన్ని మోసం చేసింది

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-ములుగు

దేవుళ్ల సాక్షిగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణా రైతాంగాన్ని మోసం చేసిందనీ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలో జంపన్న ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో రైతు రుణమాఫీ అనేది పచ్చి గారడి, ఒక మోసంగా మారిందనీ, రైతుల రుణమాఫీ విషయంలో అరకొర డబ్బులు ఇచ్చిన ప్రభుత్వం, నిలదీసిన వారిపై దాడులకు పాల్పడుతుందన్నారు. మాజీ మంత్రి,సినియర్ నాయకుడు హరీష్‌రావు క్యాంప్ కార్యాలయంపై పట్టపగలే పోలీసులను అడ్డుపెట్టుకొని దాడి చేసారనీ, రాష్ట్రంలో నడుస్తుంది గుండాల రాజ్యమా, పోలీసుల రాజ్యంలో అర్థం కావడంలేదన్నారు. అసెంబ్లీ సాక్షిగా మహిళా ఎమ్మెల్యేపై సీఎం అవమానించారనీ, ఉచిత బస్సు ప్రయాణాలలో ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయనీ, బస్సుల సంఖ్య పెంచి ప్రజల సమస్యలు తీర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఏనుగు రాకేష్‌రెడ్డి, భూక్య జంపన్న తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ శిబిరాలు

నవతెలంగాణ-ములుగు

జిల్లాలోని దివ్యాంగులకు ఉపకరాణాల దరఖాస్తుల స్వీకరణకు ఈనెల 21, 22, 23 లలో శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు, ఈ సదవ కాశాన్ని జిల్లాలోని దివ్యాంగులు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మండల తహసిల్దారులు, మండల అభివద్ధి అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

రోడ్లపై స్వయంగా గుంతలు పూడ్చిన పోలీసులు

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

జాతీయ ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా మారిన గుంతలను సోమవారం ఏటూరునాగారం ఎస్సై తాజొద్దీన్ స్వయంగా గుంతలు పూడ్చి ప్రయాణికులకు రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచారు. ఎటునాగారం నుండి తాడువాయి వరకు ఇసుక లారీలతో రోడ్లు పూర్తిగా అధ్వానంగా మారడమే కాకుండా పెద్దపెద్ద గుంతలు ఏర్పడి ప్రయాణికులకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాయి ఇటీవల రోడ్డు ప్రమాదాలు ఎక్కువ కావడంతో స్పందించిన ఎస్సై స్వయంగా గుంతలు పూడ్చే పనిలో పడ్డారు.రహదారి మార్గం గుండా ప్రయాణించే వాహనదారులు దశ్యాన్ని చూసి పోలీసుల సేవలను కొనియాడుతూ శభాష్ పోలీస్ అంటూ అభినందించారు. ఈ మార్గం లో ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడడంతో రాత్రిపూట ప్రయాణించే వాహనాలు ప్రమాదకరంగా మారిన గుంతలను గమనించక పోవడంతో రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరిగిన సంఘటనలు నేలకొన్నాయి. వాహన దారులు అతి వేగంగా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని. రోడ్లపై ప్రమాదకరంగా ఏర్పడిన గుంతలను గమనించి నిదానంగా వెళ్లాలని వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పకుండా ధరించాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఆడబిడ్డలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

భూపాలపల్లి ఎమ్మెల్యే
గండ్ర సత్యనారాయణరావు
ఘనంగా రాఖీ పండుగ వేడుకలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఆడబిడ్డల అభివద్ధికి, భద్రతకు ప్రభుత్వం కట్టబడి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాఖి పండుగ సందర్భంగా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీదేవి ఆధ్వర్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆడబిడ్డల ఆత్మగౌరవం, భద్రత, అభివద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మహిళలకు అన్నివేళలా అన్ని



విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

మహదేవపూర్ : మండల కేంద్రంలో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా అన్నా చెల్లెకు చెల్లెకు అన్నకు అనుమందానికి ప్రత్యేకగా రాఖీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. సుదూర ప్రాంతాల నుండి అన్నదమ్ములకు రాఖీ కట్టడానికి అక్క చెల్లెలు ఈ సందర్భంగా తమ అన్నదమ్ములకు ఇల్లు లోకి వచ్చి అన్నలకు తమ్ములకు రాఖీలు కట్టి ఆనంద ఉత్సవాల మధ్య రాఖీ వేడుకలు నిర్వహించుకున్నారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో తహసిల్దార్ ప్రలాద్ రాథోడ్‌కు తాజా ఎంపీపీ రాణిబాయ్ రాఖీ కట్టి కట్టారు. టిడిపి నాయకురాలు అరుణ తాజా మాజీ ఉపసర్పంచి ఎండీ సల్మాన్ ఖాన్‌కు, జాగతి నాయకుడు మహేష్‌కు రాఖీ కట్టారు.

మల్హర్‌రావు : మండలంలోని అన్ని గ్రామాల్లో అంగరంగా వైభవంగా.. అనుబంధాల రాఖీ వేడుకలు ఘనంగా జరిగాయి. అందుబాటులో లేనివారికి కొరియర్,పోస్ట్ ద్వారా ముందస్తుగానే రాఖీలు పంపారు. అలాంటి విలువలు,విశిష్టలు కలిగిన పండుగ రాఖీ. కష్టసుఖాల్లో, సుఖ సంతోషాల్లో మేము ఉన్నామనే భరోసాను అక్కాచెల్లెళ్లకు కల్పించడమే రాఖీ పండుగని సోదరిసోదరులకు ప్రగాఢ నమ్మకం.

పండుగ పబ్బం ఎరుగని ఫైనాన్స్ కంపెనీలు

బంధువులు చనిపోయినా సరే
డబ్బులు కట్టాల్సిందే...
ముక్కుపిండి వసూలు చేస్తున్న ఏజెంట్లు
ఇబ్బందులు పడుతున్నా మహిళలు
పట్టించుకుని అధికార యంత్రాంగం

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పేరు మోసిన బ్యాంకులకు అనుబంధంగా అనేక ఫైనాన్స్ సంస్థలు వెలిశాయి. అవి పదిమంది ఆపైన మహిళలను గ్రూపులుగా తయారుచేసి వారం వారం, నెల నెలా కట్టే విధంగా డబ్బులు అప్పుగా ఇస్తున్నాయి. ఇచ్చిన డబ్బుల రికవరీ విషయంలో పదిమందిలో ఒకరు బాధ్యత తీసుకునేలా



వ్యవహరిస్తూ వారం వారం, నెల నెలా కలెక్షన్ ఏజెంట్ వచ్చి వారి దగ్గర నుండి డబ్బు వసూలు చేసుకుని వెళతారు. అయితే వారి వసూళ్లకు ఆడవాళ్లకు సంబంధించిన పండుగ, పబ్బంతో పనిలేదు. సోమవారం రాఖీ పండగ సందర్భంగా వసూళ్లకు పాల్పడిన ఒక ఫైనాన్స్ సంస్థ తీరే దీనికి నిదర్శనం. పండుగ పూట మహిళలు సహజంగా కుటుంబ సభ్యులు, బంధువులు, పిండివంటలు, ప్రత్యేక వంటలతో బిజీగా వుండడం సహజం. ఈ మాత్రం ఆలోచన, అవగాహన వసూళ్ల సంస్థలకు లేదా? ఒకవేళ ఉండి కూడా ఎవరేమంటారు అనే దౌర్జన్య రీతా అని జిల్లా కేంద్రంలోని పలు కాలనీలలో కాలనీ వాసులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కుటుంబాలలో గొడవలకు కారణం కాకుండా, ఆడపడుచులను బాధ పెట్టకుండా పండుగకు ఒక రోజు ముందు లేదా వెనుక తీసుకుంటే కొంపలేమైనా మునిగిపోతాయా? అని ప్రజలు ఆయా సంస్థలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ఎవరైన కుటుంబ సభ్యులు చనిపోయినప్పటికీ డబ్బులు కట్టాల్సిందే మరీ. దీనిపై అధికారులు దృష్టి సారించి ఫైనాన్స్ కంపెనీల తీరు మార్చేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఫోటోగ్రఫీ టెక్నాలజీతో ఉపాధి

కాకతీయ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎండీ రఫీ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

185 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలో కెమెరా సష్టికర్త లూయిస్ జాకర్స్ మండే డాగురె చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎండి రఫీ మాట్లాడుతూ ఫ్రొటోగ్రఫీ గొప్పతనాన్ని తెలుపుతూ ఫోటో ఒక జ్ఞాపకం,తరాలు మారిన ఫోటో శాశ్వతము, మనిషి అశాశ్వతము అని ఫోటో కెమెరా సష్టికర్త డాగూరే పుట్టిన రోజున ప్రపంచ వ్యాప్తంగా ఫోటోగ్రఫీ దినోత్సవంగా జరుపుకుంటారని కెమెరా టెక్నాలజీ ద్వారా కొన్ని కోట్ల మంది తమ జీవనోపాధిని కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు. ఫోటోగ్రఫీ వత్తిలో ఉన్న మిత్రు లందరూ నిత్యం నూతనం అనే సిద్ధాతంతో ఈ వత్తి ధర్మాన్ని గౌరవిస్తూ ముందుకు నడవాలని ఫోటోగ్రాఫర్లు అందరికి శుభాకాంక్షలు తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నేరెళ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గోపరాజు రాజు, భూపాల పల్లి మండల ప్రధాన కార్యదర్శి కార్కురి సతీష్, కోశాధికారి అముదాల మహేందర్, సీనియర్ ఫోటో గ్రాఫర్లు ఈర్నాల బాలకిషన్, దొమ్మటి రవీందర్, తోట శ్రీనివాస్, కోరె సదానందం, బోయిని ప్రసాద్, మోహన్, కిషోర్, మల్లేష్, కార్కూరి శ్రీనివాస్, పూర్ణచెందర్ , ఇమ్రాన్, సురేందర్, మోహన్, శివ, జలీల్ తదితరులు పాల్గొన్నారు.



మల్హర్‌రావు : 185వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగులాంబిక ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో కెమెరా సష్టికర్త లూయిస్ జాకస్ మండే దాగూరేకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు.ఈ సందర్భంగా ఫోటో గ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు జక్కుల రమేష్ ,ప్రధాన కార్యదర్శి సలాది నవీన్,కోశాధికారి ఆకుల సతీష్, ఫోటోగ్రాఫర్‌లు వేల్పుల సతీష్,మదునయ్య, రాజశేఖర్ పాల్గొన్నారు.

భూపాలపల్లిటౌన్ : ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవం సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు ఫోటోగ్రాఫర్ లు మన తెలంగాణ శ్రీనివాసు, వార్త ఇమ్రాన్, ఆంధ్ర జ్యోతి పాలకుర్తి, మదుగౌడ్ అప్పం కిషన్, తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : శ్రీ కాలేశ్వరం ముక్తేశ్వర ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మండలంలోని ఫోటో, వీడియో గ్రాఫర్స్ అందరూ మండలంలోని గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

అనంతరం కేక్ కట్ చేసుకుని సంబరాలు చేసుకున్నారు.కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్, మండల గౌరవ అధ్యక్షులు బుర్రి లింగయ్యగౌడ్, మండల అధ్యక్షులు మేకల రాజేష్, ప్రధాన కార్యదర్శి పెండ్యాల పెద్ద నరసింహస్వామి, కోశాధికారి పెండ్యాల చిన్న నరసింహస్వామి, ఉపాధ్యక్షులు కావేరి సంతోష్, జిల్లా కార్యవర్గ సభ్యులు పంతకాని సమ్మయ్య, చిప్ప జయంత్ తదిరులు పాల్గొన్నారు.

టేకుమట్ల : 185 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల ఫోటోగ్రఫీ సభ్యుల ఆధ్వర్యంలో మొట్టమొదటి కెమెరా సష్టికర్త లూయిస్ జాకాస్ మండే డా గూరే చిత్రపటానికి పూలమాలలు వేసి కెమెరాలకు పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫోటోగ్రఫీ గొప్పదనాన్ని ఫోటో ఒక జ్ఞాపకం తరాలు మారిన ఫోటో శాశ్వతం మనిషి అశాశ్వతమనివారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దాసరపు సదానందం, ప్రధాన కార్యదర్శి నిమ్మల దేవేందర్, కోశాధికారి బొంగో నీ నరేష్ బొంగో నీ తిరుపతి, రగోత్తం రెడ్డి లింగమూర్తి, వెంకటేష్, సతీష్, మహేందర్ ,తదితరులు పాల్గొన్నారు.

నేడు గణపురంలో మంత్రుల పర్యటన

నవతెలంగాణ-గణపురం

రాష్ట్ర మంత్రులు జూపల్లి కష్టారావు, కొండా సురేఖ, దానసరి సీతక్క ఇతర ముఖ్య నేతలు, గణపురం మండల కేంద్రాలలో మంగళవారం పర్యటించనున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కోటంచ, తిరుమలగిరి శివారు ప్రాంతంలో గల పాండవుల గుట్టలు, బుగులోని జాతర, గణపురం మండల కేంద్రంలోని ఘనప సముద్రం చెరువుకట్ట, గణపేశ్వరాలయం కోటగుళ్ల పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ 20వ తేదీన రాష్ట్ర మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యంగా పాండవుల గుట్ట పైనుంచి బుగులోని వెంకటేశ్వరస్వామి గుట్టకు నేరుగా వెళ్లేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. గణపసముద్రం చెరువు కట్ట, కోటగుళ్ల ఇతర అభివద్ధి పనులు చేసేలా ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు తాసిల్దార్ మురళీధర్‌రావు ఎంపీడీవో భాస్కర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ డైరెక్టర్



కట్కూరి శ్రీనివాస్ నాయకులు మోటపోతుల శివశంకర్‌గౌడ్ నారగాని దేవేందర్‌గౌడ్, చోటే మియా, వడ్లకొండ నారాయణగౌడ్ పాల్గొన్నారు

రేగొండ : నేడు నియోజకవర్గంలో జరిగే పలు అభివద్ధి పనులకు రాష్ట్ర మంత్రులు జూపల్లి కష్టారావు, కొండా సురేఖ, దానసరి సీతక్క ఇతర ముఖ్య నేతలు రస్నున కార్యక్రమాన్ని భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని పాండవుల గుట్టల వద్ద విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ, గణపురం మండల కేంద్రాలలో మంగళవారం పర్యటించనున మంత్రులు ఉదయం రేగొండ మండలం కొడవటంచ ఆలయంలో రూ. 12కోట్ల15లక్షలతో పలు అభివద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అనంతరం, తిరుమలగిరి శివారు ప్రాంతంలో గల బుగులోని వెంకటేశ్వరస్వామి దర్శించుకుని పాండవుల గుట్టలును సందర్శించి మంత్రులు గుట్టల పైకి ఎక్కి టూరిజం ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేస్తారని ఆయన తెలిపారు. పాండవుల గుట్టల పైనుండి బుగులోని వెంకటేశ్వరస్వామి జాతరకు నేరుగా వెళ్లేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య టూరిజం చైర్మన్ రమేష్ రెడ్డి, అప్పం కిషన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకయల నరసయ్య కాంగ్రెస్ నాయకులు మేకల బిక్షపతి, పున్నం రవి, మైస బిక్షపతి, రాజేశ్వరరావు, నిమ్మల విజేందర్, వెంకటస్వామి, సురేందర్, ఓం ప్రకాష్, అమ్ముల సదయ్య, రమణారెడ్డి, కుమారస్వామి మండల నాయకులు యూత్ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 10దరఖాస్తులు

నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలో తహసీల్దార్‌కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 10 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ ప్రహ్లాదరాథోడ్ తెలిపారు. ప్రతివారం సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మండలంలోని 18గ్రామ పంచాయతీల నుండి దరఖాస్తులు తీసుకుంటున్నామని, సోమవారం 10 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సహకార బ్యాంకు చైర్మన్ వామన్ రావు తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

బస్సుల కోసం ప్రయాణికుల నరకయాతన

ఫ్రీ బస్సులు కల్పించడంలో ఆర్టీసీ విఫలం

నవతెలంగాణ-ఏటూరు నాగారం

బస్టాండ్ ప్రాంతాలలో ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల కోసం ఎదురుచూసి నరకయాతన అనుభవించారు .రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలు వారి సోదరులకు రాఖీ కట్టడానికి బస్టాండ్ ప్రాంతాలకు చేరుకొని బస్సుల కోసం పడి గాపులు కాశారు. రెండు మూడు గంటలు సమయం పట్టిన బస్సులు రాకపోవడంతో మహి ళలు ప్రవేట్ వాహనాలపై మొగ్గు చూపారు. హనుమకొండ నుండి ఏటూరునాగారం వచ్చే రూట్ బస్సులను ఆర్టీసీ యాజమాన్యం హైదరాబాద్ వైపు మళ్లించడంతోపండుగ రోజున ప్రయాణికులకు పడిగాపులు తప్పలేదు. బస్సుల కోసం బస్టాండ్‌లో గంటల తరబడి వేచి చూడాల్సిన దుస్థితి నెలకొంది. ఏటూరునాగారం ఆర్టీసీ బస్టాండ్ ఐదు మండలాలకు కేంద్ర బిందువు. ఏ బస్సు అయినా ఇక్కడికి వచ్చి వెళ్లాల్సి ఉంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సుతో ఆర్టీసీ అధికారులు ప్రయాణికులకు తగ్గట్టుగా సర్వీసులను నడిపేందుకు ఆసక్తి చూపలేదు. మహిళల ఉచిత ప్రయాణం తో రాఖీ పౌర్ణమి పండుగ వల్ల వారి సోదరులకు రాఖీలను కట్టుకునేందుకు పల్లెల నుంచి పెద్ద ఎత్తున వారు పుట్టిన ఊర్లకు పోయేందుకు మహిళలు ఎంతో ఉత్సాహంతో వచ్చారు. సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా ఏటూరునాగారం బస్టాండ్‌లో వందలాది మంది ప్రయాణికులు హన్మకొండ, మణుగూరు, భద్రాచలం, వెంకటాపురం(కె), తుపాలకుగూడెం, హైదరాబాద్, భూపాలపల్లి ప్రాంతాలకు తరలివెళ్లేందుకు బస్సుల కోసం నరకయాతన పడ్డారు. చేసేది ఏమిలేక ప్రైవేటు మ్యాజిక్‌లలో సైతం తరలివెళ్లాల్సి వచ్చింది. అప్పుడో ఇప్పుడో వచ్చిన బస్సులో సీటు కోసం కిటికీల వద్ద సీట్లను దక్కించుకునేందుకు ఎగబడుతున్నారు. పండుగ రోజు ప్రయాణికుల రద్దీ ఉందని తెలిసినప్పటికీ సర్వీసులను పెంచకపోవడంతోపాటు కొన్ని సర్వీసులను ఆర్టీసీ రద్దు చేసింది. దీంతో మహిళలు ఉచిత బస్సు ప్రయాణంపై విరక్తి చెందుతున్నారు.



ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

కేటీఆర్‌కు రాఖీ కట్టిన బడే నాగజ్యోతి

నవతెలంగాణ-ములుగు

అన్నాచెల్లెళ్లకు అనురాగానికి ప్రతీక అయిన రక్షాబంధన్ సందర్భంగా ములుగు మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి సోమవారం హైదరాబాదులో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ నాగజ్యోతికి శుభాకాంక్షలు తెలిపి జిల్లా రాజకీయాల గురించి కొద్దిసేపు చర్చించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై పోరాడాలని సూచించారు.

తాడ్వాయి : మండల వ్యాప్తంగా సోమవారం రాఖీ పండుగ ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. అక్క చెల్లెల్లు తమ సోదరులకు రాఖీలు కట్టీ శుభాకాంక్షలు తెలిపారు. రాఖీలకు వచ్చిన మహిళలతో ఇంద్రియ కేంద్రాల వద్ద సందడి నెలకొంది. ఈ మేరకు రాఖీ కట్టిన సోదరీమణులకు సోదరులు కానుకలు అందించారు. జిల్లా కేంద్రంలో మంత్రి సీతక్క మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, పిఎసిఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, మాజీ ఎంపిటిసి రాజు గౌడ్, కాంగ్రెస్ యూత్ నాయకులు కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతిలకు మంత్రి సీతక్క ఒకరోజు ముందుగానే రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్ తినిపించారు. రాఖీ పండుగ విశిష్టతను తెలియజేశారు. మన భారతీయ సంస్కతులను, సంప్రదాయాలకు ప్రతీక గా రక్షాబంధన్ ఉత్సవాలు నిర్వహించారు. సమాజంలో అన్నా చెల్లెలు అనుబంధం చాలా గొప్పదని కొనియాడారు. అనంతరం బాలికలు స్వయంగా రాఖీలు తయారుచేసి అన్నయ్యలకు కట్టారు.

గోవిందరావుపేట : మండల వ్యాప్తంగా రాఖీ పౌర్ణమి వేడుకలను మహిళలు సోమవారం ఎంతో గౌరవంగా ప్రేమతో జరుపుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వచ్చి పోయే బస్సుల ద్వారా కార్ల ద్వారా ఇతర వాహనాల ద్వారా ఆడపడుచులు తమ పుట్టింటికి చేరుకొని తమతోబుట్టువులకు అన్నలకు తమ్ముళ్లకు అక్కలు చెల్లెమ్మలు రాఖీలు కట్టి స్వీట్లు తినపించారు. అంతేకాక రాఖీ కట్టిన చెల్లెమ్మలకు అన్నయ్యలు పుట్టింటి కానుకగా నూతన వస్త్రాలను అందించారు. నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి సీతక్క మండలంలోని పలువురు ప్రముఖ కాంగ్రెస్ నాయకులకు రాఖీ కట్టి ప్రేమానురాగాన్ని చాటుకున్నారు. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటకష్ణ యూత్ కాంగ్రెస్ నాయకుడు పెండెం శ్రీకాంత్‌లు సీతక్కతో రాఖీలు కట్టించుకుని చీరలను కానుకగా అందించారు.

నేడు జిల్లాలో ముగ్గురు మంత్రుల పర్యటన

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వైడాకుల అశోక్

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లాలో రాష్ట్ర మంత్రులు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖలు మంగళవారం జరిగే మంత్రుల పర్యటన విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సోమవారం తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం జిల్లాలోని పర్యాటక ప్రాంతాలైన రామప్ప, లక్నవరం, మేడారంలో పర్యటించనున్నారన్నారు. రాష్ట్ర మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్, కార్యకర్తలను, మహిళా నాయకులు, యువజన నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

అంబేద్కర్ విగ్రహానికి రాఖీ

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండలంలోని కడారిగూడెం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాఖీ కట్టారు. ధర్మ సమాజ్ పార్టీ ఉద్యమ ఆధ్వర్యంలో మహిళలు రాఖీ కట్టి అంబేద్కర్ మహిళల రక్షణ కోసం చేసిన కృషికి రుణం తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ కంజర్ల రంజిత్ కుమార్, మహిళలు పాల్గొన్నారు.

ఇల్లందలో జంజా ఉత్సవం

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలోని మార్కండేయ ఆలయంలో సోమవారం జంధ్యాల పౌర్ణమి సందర్భంగా గ్రామంలోని పద్మశాలి కులస్తులంతా కలిసి మర్కండేయా ఆలయంలో జంజా ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బేతి సాంబయ్య,రమేష్,సాంబయ్య పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్లు అరెస్ట్

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారులో సోమవారం కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు వర్ధన్నపేట పోలీసులు కొత్తపల్లి గ్రామంలోని కల్లుమండవా దగ్గరలో ఐదుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్న వ్యక్తులను ఆధీనంలోకి తీసుకున్నారు. ఆ వ్యక్తుల నుండి 10170 రూపాయలు, రెండు సెల్ ఫోన్లు మరియు ఆటలో ఉప యోగించిన పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నారు.

నవతెలంగాణ
4
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
మంగళవారం ఆగస్టు 20, 2024 www.navatelangana.com

ఆడబిడ్డల రక్షణకు ప్రతీకగా రాఖీ

- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రాఖీ పండుగ ముందుకు చాచిన ఈ చేతి పిడికిలి. నిండు నూరేళ్ళు మీ పట్ల బాధ్యతగా ఉంటుంది ! రాఖీ కట్టేటప్పుడు వేస్తున్న ముడులను చూసి కల కాలం మీరు సుఖ:సంతోషాలతో ఉండాలి !! సోదర సోదరీమణులకు మాత్రమే కాకుండా సమాజంలోని ప్రతి ఆడబిడ్డకు రక్షణగా ఉండటం మన బాధ్యతను గుర్తుచేస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహిస్తోన్న బాలసదనం ఆశ్రమంలోని చిన్నారులతో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ లు రక్షాబంధన్ వేడుకలను ఆహ్లాదంగా జరుపుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పిల్లలు 'బేటీ బచావో.. బేటీ పడావో' అనేనినాదంతో వారికి రాఖీలను కట్టారు. అలాగే వారు బాలసదనం చిన్నారులను ఆప్యాయంగా పలకరించి, పిల్లలతో ఎంతో ఉత్సాహంగా గడిపారు. అనంతరం సదనం చిన్నారులందరికీ స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధానసమావేశ మందిరంలో ప్రజావాణి అనంతరం బల సదనం చిన్నారులు జిల్లా అధికారులందరికీ రాఖీలు కట్టడం జరిగింది.

ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీకలెక్టర్ సుహాసిని, ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్న, జిల్లా సంక్షేమ అధికారిని జె. జయంతి, జిల్లా బాల పరిరక్షణ అధికారి ఎల్.రవికాంత్, బాలసదనం సూపరింటెండెంట్ వేరోనిక, వివిధ శాఖల జిల్లా అధికారులు, హోం సిబ్బంది, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జంజిరాల పౌర్ణమి వేడుకలు



నవతెలంగాణ-పాలకుర్తి

జంజిరాలపౌర్ణమి (నూలుపోగుపౌర్ణమి)ని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలో గల పంచ గుళ్ళు ఓంకారేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా జంధ్యాల పౌర్ణమి వేడుకలను నిర్వహించారు. పద్మశాలిలు భక్త మార్కండేయ మహర్షికి సమర్పించే పట్టు వస్త్రాలను పద్మశాలి సంఘం మండల ప్రధాన కార్యదర్శి పెనగొండ రమేష్ ఇంటి నుండి పద్మశాలిలు బ్యాండ్ మేళాలతో ఓంకారేశ్వర ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్లారు. ఆలయ అర్చకులు గంగు రఘుశర్మ, భక్త మార్కండేయ స్వామికి పంచామృతాభిషేకం ,గణపతి హోమం, యజ్ఞోపవీత ధారణ జరిపారు. ఈ కార్యక్ర మంలో శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంక టయ్య, ఆలయ సిబ్బంది ఎ.ఓంప్రకాష్, ఏ.రమేష్, పోపాసంఘం జిల్లా సహాయ కార్యదర్శి చిదురాల ఎల్లయ్య, పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం అ ధ్యక్షులు చిలకమారి వెంకటేశ్వర్లు,చిలుకమారి సోమేశ్వర్, తెలంగాణ పద్మశాలి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్, కాటబత్తిని రమే ష్, చిలుకమారి వరప్రసాద్,కాటబత్తిని సోమేశ్వర్,చిలకమ్మారి సమ్మయ్య, కూరపాటి సుదర్శన్, వైట్ల పుండరీకుడు, భారత వెంకన్న, మేడారపు సోమనారాయణ, గజ్జెలి వెంకన్న, పెనుగొండ సోమశేఖర్, పెనుగొండ వెంకటేశ్వర్లు, ఎన గందుల శ్రీను,ఈగ శ్రీను, పొన్నాల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నమ్మకం కల్పించాల్సిన బాధ్యత విశ్వవిద్యాలయానిదే

- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వీసీ రాజశేఖర్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విద్యార్థుల లో నమ్మకం కల్పించవలసిన బాధ్యత విశ్వవిద్యాలయాల పై ఉన్నది అని హైదరానాడ్ యూనివర్సిటీ, ప్రొఫెసర్ వైస్ ఛాన్సలర్, సీనియర్ మనజ్మెంట్ ఆచార్యులు ఆచార్య బి.రాజ శేఖర్ అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ 48 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అధ్యక్షతన సాయంత్రం నిర్వహించిన విస్తృత ఉపన్యాస కార్యక్రమంలో ప్రధాన వక్త గా విచేసి "న్యాక్ అక్రిడిషన్, ర్యాంకింగ్ ఇన్ హయ్యర్ ఎడ్యుకేషన్" అనే అంశం పై బోధనా, బోధనేతర ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు.

కాంగ్రెస్ ఎస్సీసెల్ జాయింట్ కన్వీనర్‌గా సిద్దులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం జాయింట్ కన్వీనర్ గా మిద్దపాక సిద్దులను నియమిస్తూ రాష్ట్ర ఎస్సి విభాగం అధ్యక్షులు నగరిగారి ప్రీతం నియామకపత్రాన్ని సోమవారం అందజేశారు. అనంతరం జనగామ డిసిసి అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిద్దులు మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతమ్, జిల్లా కాంగ్రెస్ నాయకులకి, శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సిద్దులుకి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ విభాగం జాయింట్ కన్వీనర్ గా పదవి వచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి భవిష్యత్తులో ఇంకా ఉన్నత పదవులు రావాలని, పార్టీకి పనిచేయాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, మాజీ ఎంపిటిసి మెరుగు బాల్ రాజ్ గౌడ్, మల్లేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న మిగిలిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రానికి చెందిన కె.నరేందర్, వ్యవసాయ శాఖకు సంబంధించి రైతు రుణ మాఫీ కొరకు సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకున్నారు. కుందారంగ్రామం, లింగాల ఘనపురం మండలానికి చెందిన గంగసాని రంజిత్ రెడ్డి, రెవెన్యూ శాఖకు సంబంధించి తమ 14 ఎకరాల 20 గుంటల భూమిని అక్రమంగా కౌలుపేరుతో సాగు చేస్తున్నందున భూదురాక్రమణ కింద తగినచర్యలు తీసుకొనుట కోసం దరఖాస్తు చేశారు. నమిలిగొండ గ్రామం, ఘనపూర్ (స్టేషన్) మండలానికి చెందిన నిమ్మ వెంకటొరెడ్డి, ఉరుమడ్ల బుచ్చమ్మ పెద్దపుంద్ర వెంకట రెడ్డిల ఇళ్లపై నుంచి విద్యుత్ సర్వీస్ లైన్‌లను తొలగించాలని జనగామ విద్యుత్ ఎస్ఈకి ఆర్జీ ద్వారా కోరారు. ఖిలాషాపూర్ గ్రామం, రఘునాథపల్లి మండలానికి చెందిన విద్యా సాగర్ రెవెన్యూ శాఖకు సంబంధించిన తమ 5 గుంటల భూమిని అక్రమంగా చేసుకున్న పట్టా గురించి వినతిపత్రం అందజేశారు. పటేల్ గూడెం గ్రామం లింగాలఘనపురం మండలానికి చెందిన గ్రామ సర్పంచులు, సీడీఎఫ్ నిధులతో వేసిన సీసీ రోడ్డు నిర్మాణం ధ్వంసం గురించి అర్జీ చేశారు. ఇలా తదితర సమస్యలపై నేడు (10) దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహశీల్దార్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, అప్పటికప్పుడు దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, వాటి పరిష్కారంలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్న, జనగామ డిఆర్‌డిఓ పీడీ వసంత, జిల్లా విద్యాశాఖ అధికారి రాము, జిల్లా పౌర సరఫరాల అధికారిణి రోజారాణి, డిబ్ల్యూఓ జయంతి, డిఎఓ వినోద్‌కుమార్, వివిధశాఖల సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పొంగిపారని వాగులు-నిండని చెరువులు



నీరులేక వెలవెలబోతున్న చెరువు



నీరులేక వడలిపోతున్న పత్తిచేను

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

గత పది రోజుల నుండి ఎండలు వేసవి కాలాన్ని తలపించేలా ఎండలు దంచి కొడుతున్నాయి. జీవనోపాధికి వ్యవసాయ పనులతో పాటు వివిధ రకాల పనుల నిమిత్తం బయటకు వెళ్లిన జనం ఎండలకు అల్లాడిపోతున్న పరిస్థితి నెలకొంది. పూతకు వచ్చిన ప్రత్తి పంటతో పాటు మొక్కజొన్న వంటి ఇతర పంటలు ఎండలకు ఒళ్ళిపోతున్నాయి. గత పదిరోజుల ముందు క్రితం దాదాపు 15 రోజులపాటు కురిసిన ముసురుల వానలకు వాగులు పారలేదు చెరువుల నిండలేదు. రైతులు విత్తనాల విత్తుటకు సాధారణ వర్షపాతం మాత్రమే కురిసింది. చెరువులు కుంటల్లో నీరు లేకపోయే సరికి వేసవికాలం నాటి విధంగానే బోర్లు నీళ్ల పోస్తున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. స్టేషన్ ఘన్‌పూర్ రిజర్వాయర్ నుండి విడుదల కావలసిన దేవాదుల నీరు కూడా వర్షాకాలం ప్రారంభం నుండి నేటికీ కూడా విడుదల కాకపోవడంతో కాలవ సమీప ప్రాంతంలో ఉన్న రైతులకు సాగు నీరుతో పాటు బోర్లలో నీటిశాతం కూడా పెరిగే అవకాశం ఉండేదని రైతులు ఆశాభావంతో ఉన్నారు. రిజర్వాయర్లలో సరిపడా నీరు ఉన్నప్పటికీ పంట పొలాలకు నీరు ఎందుకు విడుదలచేయడం లేదని రైతుసంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే నీరువదలాలని రైతులు, రైతుసంఘాలు కోరుతున్నారు.

జిల్లాలో కన్నుల పండుగగా రాఖీ పౌర్ణమి వేడుకలు











నవతెలంగాణ-జనగామ

అన్నాచెల్లెళ్ల మధ్య అనురాగం, ఆప్యాయత, అనుబంధాలను పంచేదే రాఖీ పౌర్ణమి వేడుకలు జనగామలో కనుల పండుగ నిర్వహించారు. ఆడబిడ్డలు అక్క చెల్లెలు పుట్టింట్లో తమ తమ అన్నదమ్ములకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా కేంద్రంలో ప్రజలు రాఖి పండుగను నిర్వహించుకున్నారు. జనగామ పట్టణంలోని ఆయా ప్రభుత్వ కార్యాలయాలలో తోపాటు మున్సిపల్ కార్యాలయంలో మహిళా సిబ్బంది కౌన్సిలర్లు రాఖీబంధం వేశారు. రాఖి పండుగ సందర్భంగా జనగామ బస్టాండు రైల్వే స్టేషన్లు ప్రజలతో కిటకిటలాడాయి. స్వీట్ హౌస్ బేకరీలలో ప్రజలు ఎగబడ్డారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పి.జమున మాట్లాడుతూ చేస్తూ ప్రేమానురాగాలను పంచడమే రక్షా బంధన్ ఉద్దేశ్యమని పరకాల శాసనసభ్యుడు ప్రకాష్‌రెడ్డి అన్నారు. రక్షాబంధన్ పురస్కరించుకుని సోమవారం పరకాల మాజీ ఎంపీపీ తక్కల్లపల్లి స్వర్ణలత ఎమ్మెల్యేకు రాఖీ కట్టి ప్రేమను పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సోదర సోదరీమణుల అనుబంధానికి గుర్తుగా మాత్రమే కాకుండా ఆత్మీయుల మధ్య కూడా ఐక్యమత్యానికి పరస్పర చిహ్నంగా రాఖీ పౌర్ణమి పండుగ చేసుకుంటారన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా పరకాల నియోజకవర్గ ప్రజలకు ప్రజలకు ఎమ్మెల్యే రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్రమైన సోదరభావాన్ని బలోపేతం చేసే పండుగే రాఖీ అని, దేశ సంస్కృతి సాంప్రదాయాలో ఇది గొప్ప ఆచారమని, ప్రజలమధ్య సోదరభావం విలసిల్లాలని కోరుకున్నారు.

బచ్చన్నపేట : మండలంలోని గ్రామాల్లో గురువారం నాడు రక్షాబంధన్ పర్వదిన వేడుకలను ప్రజలు అత్యంత ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్ల ప్రేమానురాగాలకు ప్రతీకైన రాఖీ పండుగను పురస్కరించుకొని సోమవారం నాడు డివిజన్ వ్యాప్తంగా ప్రతి ఇంట్లో ఆనందోత్సాహాలు ప్రేమానురాగాలు వెల్లివిరిసాయి. రాఖీ పండుగ సందర్భంగా గురువారం తెల్లవారుజాము నుండి అక్క చెల్లెళ్లు తమ సోదరులకు రాఖీలు కట్టి వారు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో తులతూగాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వాదాలు అందజేశారు. రాఖీ పండుగ సందర్భంగా తమ తమ సోదరులకు రాఖీలు కట్టి కలకాలం తమకు రక్షగా ఉండాలని వారు ఆకాంక్షించారు. తమకు రాఖీలు కట్టిన సోదరీమణులకు సోదరులు తమ శక్తి మేరకు కానుకలు అందజేసి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు . కలకాలం వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రాఖీ పండుగను పురస్కరించుకొని గురువారం జనగామ పట్టణ, మండల కేంద్రంలో రాఖీలు అమ్మే దుకాణాలు వినియోగదారులతో సందడిగా కనిపించాయి. అదేవిధంగా మిఠాయి దుకాణాలు కూడా పెద్ద ఎత్తున వినియోగదారులతో కళకళలాడాయి. రాఖీలుకట్టి తమ సోదరులకు మంగళహారతులు ఇచ్చి సోదరీమణులు రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు.

పాలకుర్తి : అన్నా చెల్లెల అనురాగానికి, అక్క తమ్ముళ్ల ఆత్మీయతకు ప్రత్యేకగాజరిగిన రక్షాబంధన్ వేడుకలు సోమవారం మండలంలో ఘనంగా జరిగాయి. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని రక్షాబంధన్ వేడుకలు ఊరూరా సందడిగా మారాయి. రక్షాబంధన్ వేడుకల్లో అన్నలకు, తమ్ముళ్లకు అక్కాచెల్లెళ్ల రాఖీ కట్టే శుభాకాంక్షలు తెలిపారు. మహిళలతో ఆర్టీసీ బస్సులు రాఖీ పౌర్ణమి సందర్భంగా కిక్కిరిశాయి. రాఖీ పాయింట్ల వద్ద రాఖీలు కొనేందుకు మహిళలు తరలివచ్చారు. మండల కేంద్రంలో గల బాలికల గురుకుల పాఠశాలలు సందడిగా మారాయి. దూర ప్రాంతాల నుండి గురుకులాలకు తరలివచ్చి అన్న, తమ్ముళ్ల రాఖీలు కట్టించుకుని శుభాకాంక్షలు తెలిపారు.

నేడు కలెక్టరేట్ ఎదుట రుణమాఫీ కాని రైతుల ధర్నా

నవతెలంగాణ-జనగామ



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన రుణమాఫీ పథకంలో రుణాలు మాఫీకాని రైతులందరితో నేడు కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందునాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చందునాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రూ. 2లక్షల వరకు రుణమాఫీ చేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. 9నెలలు గడుస్తున్నప్పటికీ నేటి వరకు మూడు దఫాలుగా రుణమాఫీ నిధులను జమ చేశామని చెప్తున్నారని కానీ పూర్తిస్థాయిలో రైతులందరూ లబ్ధి పొందలేకపోయారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 47 లక్షల మంది రైతులు ఉండగా వీరికి 31 వేల కోట్ల రూపాయలు రుణమాఫీకి నిధులు అవసరమని చెప్పి కేవలం 22 లక్షల మందికి రుణాలు మాఫీ చేసి రూ.17 కోట్లు నిధులు కేటాయించారని అన్నారు. ఈ నిధులు రైతులకు సంబంధించి ఆధార్ కార్డు లింక్ లేకపోవడం అకౌంట్ సాంకేతిక సమస్యలు ఉండడం, పట్టాదారు పాస్ బుక్ లేకపోవడం, పహానీ లేకపోవడం ఆధార్ కార్డులో పేర్లు తప్పులు ఉండడం బ్యాంక్ అకౌంట్లో పేర్లు తప్పులు ఉండడం అని చెప్పి రైతుల రుణాలు కాఫీ కావడంలేదని చెప్పడం సోచనీయమని విమర్శించారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు బ్యాంకు అధికారులు అదేవిధంగా ప్రభుత్వ పెద్దలు రైతుల రుణాలన్నింటిని కాఫీ చేసి కొత్త రుణాలు ఇచ్చే ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ నేడు మంగళవారం జనగామ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట వేలాది మంది రైతులతో జరుగు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

చెరువులను గోదావరి జలాలతో నింపాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జిల్లాలో ఉన్న చెరువులను గో దావరి జలాలతో నింపాలని జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి యాసారపు కరుణాకర్ సోమవారం ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆయన ఒక వినతి పత్రాన్ని కలెక్టరేట్ ఏవో రవీందర్ కు అందజేశారు. ఈ సంవత్సరం వర్షాలు సమద్ధిగా కురవని కారణంగా భూగర్భ జలాలు అడు గంటిపోయాయని, చెరువులలో నీళ్లు లేక వ్యవసాయ బావులు, బోర్లు మీద ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని పేర్కొన్నారు. ఇప్పటికి చాలా మంది రైతులు నీళ్లు లేక వరి నాట్లు వేయలేదని, పత్తి ఇతర పంటలు ఎండి పోయే పరిస్థితి ఉన్న కారణంగా వెంటనే చెరువుల ను గోదావరిజలాలతో నింపాలని వినతిపత్రంలో కోరారు.

ఎల్లయ్య స్మారకార్థం రైల్వేస్టేషన్ వద్ద అన్నదానం

నవతెలంగాణ-జనగామ



మాజీ కౌన్సిలర్ నమిలే ఎల్లయ్య జ్ఞాపకార్థం జనగామ పట్టణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం పట్టణంలోని రైల్వేస్టేషన్ వద్ద నెమలి ఎల్లయ్య కుమారులు నమిలేశంకర్, సుమన్, చిద్విలాస్, లక్కీ, లిఖిత్ వారి కుటుంబ సభ్యులు నిరాశ్రయులకు, నిరుపేదలకు 200 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు మాట్లాడుతూ గత ఏడేళ్లగా ఎల్లయ్య జ్ఞాపకార్థం కుమారులు నమిలే శంకర్ సుమన్ అమ్మ ఫౌం డేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందసేవా కార్యక్రమం నిర్వహిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారని కొనియాడారు. ఈ సేవా కార్యక్రమంలో ఆయా ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు ధర్మపురి శ్రీనివాస్, చెంచారపు బుచ్చిరెడ్డి, జక్కుల వేణుమాధవ్, చింతకింది మల్లేష్, ఎండి. అజరుద్దీన్, యారా మల్లేష్, సాయిచందు, కొత్తపల్లి సుధాకర్,కొత్తపల్లి ప్రకాష్,రాజు, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

బమ్మెరవాసికి ఏపీలో అరుదైన గౌరవం

తెలుగు భాషా దినోత్సవ సంబరాల్లో భుజేందర్‌కు పురస్కారం

నవతెలంగాణ-పాలకుర్తి



తెలుగు భాష దినోత్సవ సంబరాల్లో మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన మాన్యపు భుజేందర్ కు అరుదైన గౌరవందక్కింది. ఈనెల 18న ఆంధ్రప్రదేశ్‌లోని బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం అంబేద్కర్ కమ్యూనిటీ భవనంలో శ్రీశ్రీ కళావేదిక ముందస్తుగా నిర్వహించిన 138వ శతాధిక కవి సమ్మేళన తెలుగు భాష దినోత్సవ సంబరాల్లో పాల్గొనాలని పోతన సాహిత్య కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు మాన్యపు భుజేందర్ కు శ్రీశ్రీ కళావేదిక ఆహ్వానం పలకడంతో తెలుగు భాష దినోత్సవ సంబరాల్లో పాల్గొన్న భుజేందర్ బమ్మెర పోతన స్ఫూర్తితో 'అమ్మ ఓ తెలుగు తల్లి మమ్ములను క్షమించమ్మా' అను శీర్షికతో కవిత గానం చేసి తెలంగాణలోని జనగామ జిల్లా పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామాన్ని ఏపీలో కీర్తి పతాకానికి చాటారు. భుజేందర్ కవిత గానానికి ప్రత్యేక గౌరవం దక్కింది. శ్రీశ్రీ కళామండలి భుజేందర్ కవిత గానానికి స్పందిస్తూ ఘనంగా సత్కరించి పురస్కారాన్ని అందజేశారు.

భుజేందర్ ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కవితగానం పట్ల శ్రీశ్రీ కళావేదిక వ్యవస్థాపక జాతీయ అధ్య క్షులు కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు కొల్లి రమావతి, జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శి మాకే బాలర్జున సత్యన్నారాయణ, డాక్టర్ పార్ధసారధి, జాతీయ ప్రధాన కార్యదర్శి, జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరిభూషణం, చిట్టే లలిత, అమలాపురం ఎమ్మెల్యే ఆనంద్‌బాబు. శ్రీశ్రీ కళావేదిక జాతీయ, రాష్ట్ర, కోనసీమ జిల్లా కార్యవర్గ సభ్యులు, తెలుగు సాహితివేత్తలు, కవులు, కవయిత్రులు పాల్గొని, పురస్కార గ్రహీతలను అభినందించరు.

దివ్యాంగ విద్యార్థుల ఉపకార వేతనాలకు దరఖాస్తులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలోని దివ్యాంగుల విద్యార్థుల కొరకు 2024-25 విద్యా సంవత్సరంలో ప్రీ-మెట్రిక్ స్కాలర్ షిప్, పోస్ట్-మెట్రిక్ స్కాలర్ షిప్ తో పాటు టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ పథకంలో భాగంగా "నేషనల్ స్కాలర్ షిప్" లను ఆన్ లైన్ పోర్టల్ ద్వారా ఫ్రెష్, రెన్యువల్ కొరకు దరఖాస్తులు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. నేషనల్ స్కాలర్ షిప్ పథకం 2024-25లో భాగంగా ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్, పోస్ట్-మెట్రిక్ స్కాలర్ షిప్, టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ స్కాలర్ షిప్ ల కొరకు శాఖ **www.depwd.gov.in,** ఆన్ లైన్‌పోర్టల్: **https://schoolarahip gov.in** లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సంబంధిత దరఖాస్తులను ఆన్ లైన్ పోర్టల్ లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రీ-మెట్రిక్ స్కాలర్ షిప్ కొరకు 9వ, 10వ తరగతులు చదువుతున్న వారు అర్హులని ఈనెల 31 వరకు దరఖాస్తు చేయాలన్నారు. పోస్ట్-మెట్రిక్ స్కాలర్ షిప్ కొరకు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలు చదువుతున్న వారుఅర్హులని, దరఖాస్తు చేసుకొనుటకు, టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ కొరకు డిగ్రీ, పీజీ, డిప్లొమా చదువుతున్న వారు అర్హులని 2024 అక్టోబర్ 31 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

అర్హులైన దివ్యాంగ విద్యార్థులు అందరూ నేషనల్ స్కాలర్ షిప్ పథకాన్ని వినియోగించుకోవాలని, పూర్తి వివరాలకు జనగామ మహిళ, శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ వారిని సంప్రదించాలన్నారు.

దౌర్జన్యానికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలో రైతు వడ్లకొండ మల్సూర్ పై దౌర్జన్యం చేసిన మహేందర్ పై చర్య తీసుకోవాలని గ్రామ రైతులు స్థానిక పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ గుండెపూడి శివారు 430/45 సర్వే నెంబర్లులో28 గుంటలు,430/11 లో 28 గుంటలు మొత్తం 1-16 గుంటలగల భూమిని ఆనాటి ఇందిరాగాంధీ ప్రభుత్వం దళిత గిరిజనులకు ఇచ్చిందని తెలిపారు. మా పట్టా భూమిలో కొంతమంది మట్టి మాఫియా గాల్లతో కలసి మా పట్టా భూమిలోఅన్యాయంగా ,అక్రమంగా వ్యవసాయ భూమిని బొందల గడ్డగా మార్చి మట్టి తరలిస్తు వ్యాపారంచేస్తున్న మహేందర్ ను మేము అడగగా మహేందర్ మట్టి మాఫియా గాళ్ళ అండతో మా పై దౌర్జన్యం చెసినాట్లు తెలిపారు. మా పట్టా భూమిలో మట్టి ఎందుకు తీసుకెళుతున్నారనీ నీ ధిక్కు ఉన్న చోట్ల చెప్పుకో పో అంటూ మహేందర్ మా పై బెదిరింపులకు పాల్పడి నాట్లు వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు పోలీసులను ఆశ్రయించినట్లు పేర్కొన్నారు. మాకు న్యాయం చేయాలని వడ్ల కొండ,మాల్సూర్, వడ్లకొండ మనోహర్ కోరారు.

టాటా ఏస్ బోల్తాపడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-మహబూబాబాద్



గృహప్రవేశం కోసం కొత్తగూడెం నుంచి తొర్రూరు కోస్తున్న టాటా ఏస్ వాహనం మహబూబాబాద్ శివారు గాంధీపురం వద్ద అధిక వేగంతో పల్టీకొట్టిన ప్రమాదంలో కొత్తగూడెం నివాసి తాటి యుగేందర్ (47) మృతి చెందినట్లు రూరల్ ఎస్ఐ రమేష్ తెలిపారు. యుగంధర్‌కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిపారు.

ఘనంగా వరల్డ్ ఫోటోగ్రఫీ డే

నవతెలంగాణ-గూడూరు



మండల కేంద్రంలో ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వరల్డ్ ఫోటోగ్రఫీ డే ను నిర్వహించారు. ఆగస్టు 19 వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా మండల అధ్యక్షుడు చెనబోయినాలక్ష్మణ్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు.. బాలచందర్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు నాసర్, మండల గౌరవ అధ్యక్షులు శ్రీరామ్, ప్రధాన కార్యదర్శి అజ్మీర వెంకట్, కోశాధికారి. ప్రభాకర్ ,గౌరవ సలహాదారు లాల్‌సింగ్, కార్యవర్గసభ్యులు చంద్రశేఖర్, నరసింహ, ముఖేష్, అజయ్, మహేష్, సలీం, నవీన్, కరుణాకర్, కొమురయ్య, మంగీలాల్, రాజేష్, సతీష్, శ్రీధర్, దినేష్ తదితరులు పాల్గొన్నారు

ఆరోగ్యశ్రీ సమ్మె నోటీసు అందజేసిన ఆరోగ్య మిత్ర

నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిడెంట్ కార్యాలయంలో విధుల్లో ఉన్న డాక్టర్ కు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆరోగ్యమిత్ర, మహబూబాబాద్ జిల్లా ఆరోగ్య మిత్రుల జిల్లా అధ్యక్షులు రాసాల శ్రీనివాస్ సోమవారం సమ్మె నోటీసు అందజేశారు గత కొన్ని సంవత్సరాలుగా సేవలందిస్తూ తక్కువ వేతనంతో ఆరోగ్య మిత్రులుగా విధులు నిర్వహిస్తున్న సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రికి, పలువురు మంత్రులు లకు వినతి పత్రాలు అందజేశారు. ఎలాంటి ఫలితం లేకపోవడంతో సమ్మెలోకి వెళ్లాలని నిర్ణయించుకొని రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య శ్రీ సేవలందనున్న ఆస్పత్రుల లో సమ్మె నోటీసులను అందజేస్తున్నారు 14 రోజుల్లో సమస్యలను పరిష్కరించని ఎడల సమ్మెలోకి వెళ్తామని నోటీసులో పేర్కొన్నారు.

గాలివాన భీభత్సంతో నేలమట్టమైన మొక్కజొన్న

నవతెలంగాణ-కొత్తగూడ



మండలంలోని ఓటాయి గ్రామం రేణ్యతండాలో ఆదివారం నాడు గాలివాన బీభత్సంతో మాలోతు రాములుకు చెందిన పది ఎకరాల మొక్కజొన్న చేనుపూర్తిగా నేలమట్టం అయినది వారితోపాటు చుట్టుపక్కల ఇతర రైతుల చేను కూడా గాలి వాన బీభత్సానికి పంట సేను పూర్తిగా నేలమట్టం అయినది ఎన్నో ఆశలతో జీవనోపాధి కొరకు వేసుకున్న ప్రధానపంట మొక్కజొన్న చేను పూర్తిగా నష్టం వాటిల్లడంతో రైతులు కన్నీరుపెట్టుకున్నారు. అధికారులు ఇట్టి పంటను పరిశీలించి అధికారికంగా నష్టపరిహారం ఇవ్వాలని రైతులు కోరారు.

దాడులపై సమగ్ర విచారణ జరిపించాలి

నవతెలంగాణ-తొర్రూరు



న్యాయవాదులపై ఇప్పటి వరకు జరిగిన సంఘట నలపై సమగ్ర విచారణ జరిపించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. హైదారాబాద్ లో సంతోష్ పై చట్ట విరుద్ధంగా జరిగిన బొరబండ పోలీసుల దాడి, వారు ప్రదర్శించిన తీరును ఖండిస్తూ సోమవారం స్థానిక కోర్టు ముందు తొర్రూర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు తమ కోర్టు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అసోసియేషన్ బాధ్యులు మాట్లాడుతూ ఇటీవల న్యాయవాదులపై, కక్షి దారుల పై పోలీసుల దాడులు పెట్రేగిపోతున్నాయనీ, భాదింపబడే వారి పక్షాన అహర్నిశలూ పోరాటం చేస్తున్న న్యాయవాదులపై ఇలాంటి దాడులు జరగడం ప్రజాస్వామ్య వ్యవస్థలో మంచి పరిణామం కాదని పేర్కొన్నారు. వీటిని అరికట్టాలంటే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రవేశ పెట్టాలనీ, ఇప్పటివరకు జరిగిన సంఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలనీ వారు ప్రభుత్వాలను డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కలువకొలను ప్రవీణ్ రాజు, జనరల్ సెక్రటరీ ఆర్కే ఘనపురం, న్యాయవాదులు బండపల్లి వెంకన్న, ప్రేమ్ చందర్, వల్లపు మహేష్, పొడకం టి యాకాంబ్రం, వల్లపు మధుసూదన్, రఘురాంరెడ్డి, వల్లపు అయిలోని, బొల్లం వెంకటేష్, నగేష్ దరావత్, నర్కుటి గోపాల్, ఎల్లేష్, బొర్రా కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులను వెంటనే రద్దు చేయాలి

నవతెలంగాణ-బయ్యారం

మండలంలో అక్రమంగా బెల్ట్ షాపులలో విచ్చలవిడిగా మద్యం హెూల్ సేల్ రేట్ల కంటే అదనంగా 50 రూపాయలు అమ్ముతున్నారని, అధి కారులు పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని తక్షణమే బెల్ట్ షాపులను రద్దు చేయాలని పివైఎల్ జిల్లా అధ్యక్షుడు తుడుం వీరభద్రం డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మండల కేంద్రంలో ఉన్న వైన్ షాపులలో దొరకని మద్యం, పర్మిషన్లు లేని బెల్టు షాపులలో అందుబాటులో ఉంటున్నాయని, వైన్ షాప్ యజమానులు మరియు బెల్ట్ షాపు వాళ్ల కుమ్మక్కై యదేచ్ఛగా బెల్ట్ షాపులలో అధిక రేట్లకు విక్రయిస్తూ అధికారులు నిబంధనలను తుంగలో తొక్కారని, దీనివల్ల వినియోగదారులు పేదవారి కుటుంబాలు ఆర్థికంగా చితికి పోవడమే కాకుండా, కుటుంబ తగాదాలు, అనారోగ్యం పాలవుతున్నారని ఆయన విమర్శించారు.

మండలంలో మద్యం మాఫియా నీడలో అధికారులు పని చేస్తున్నారని తక్షణమే అక్రమ బెల్ట్ షాపులను రద్దు చేయాలని, అధికారులు స్పందించకుంటే భవిష్యత్ కార్యాచరణకు దిగుతామని ఆయన హెచ్చరించారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- **జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్**

నవతెలంగాణ-మహబూబాబాద్



సుదూర ప్రాంతాల నుంచి ప్రజలు ఎంతో ఆశతో జిల్లా కేంద్రానికి వచ్చి జిల్లా కలెక్టర్కు ఇచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులు తక్షణం కులంకషంగా పరిశీలించి పరిష్కరించాలని రెవెన్యూ శాఖ అదనపు కలెక్టర్ ఎం డేవిడ్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ సంబంధిత జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు సంబంధించి (7), స్త్రీ శిశు సంక్షేమ శాఖ 1, ఎల్డిఎం 1, డిపిఓ 1, డీఎఫ్ఓ 1, డిపిఆర్ఓ 1, పోలీస్ 1, మొత్తం కలిపి (13) దరఖాస్తులు వచ్చాయని, ఈ దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేకుంటే తగిన సూచనలు ఇవ్వాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థినిపై దాడికి పాల్పడిన నిందితులను శిక్షించాలి



నవతెలంగాణ-తొర్రూరు

కలకత్తా రాష్ట్రంలో ట్రైనీ వైద్య విద్యార్థినీపై అత్యాచారం చేసి హత్యచేసిన ఘటనపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిచే సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావులు కేంద్ర ప్రభుత్వాన్నిపశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం తొర్రూరు మండల కేంద్రంలో వామపక్ష పార్టీలు సిపిఐ, సిపిఐ (ఎం) పార్టీల ఆధ్వర్యంలో కలకత్తా లోనీ ఆర్జీకార్ హాస్పిటల్ లో ట్రైనీ వైద్య విద్యార్థీ నీ పై జరిగిన హత్య చారాన్ని నిరసిస్తూ, గాంధీ సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వామపక్ష పార్టీల నాయకులు విశ్వేశ్వరరావు, బొల్లం అశోక్‌లు మాట్లాడుతూ 78 ఏళ్ల స్వాతంత్ర్య భారత దేశంలో ప్రభుత్వాలు నేటికి విద్యార్థినిలకు, మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో మద్యం, డ్రగ్స్, అశ్లీల చిత్రాలు , బూతు సాహిత్యాలను పూర్తిస్థాయిలో అరికట్టకుండా దిశా, నిర్భయలాంటి చట్టాలెన్ని తెచ్చిన ఉపయోగం ఏమిటని పాలకులను ప్రశ్నించారు.? పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఈ విషయంపై స్పందించకుండా మౌనం పాటించడం వెనుక ఆంతర్యమేమిటని వారు ప్రభుత్వాలను విమర్శించారు. తక్షణమే పాలకులు స్పందించి అర్జీకార్ ఘటనకు కారకులైన దుండగులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారించి, కఠినంగా శిక్షించాలని, వైద్యవిద్యార్థిని కుటుంబాన్ని అక్కడి రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో, ఇతర అన్ని ప్రదేశాలలో పనిచేస్తున్న మహిళలకు పటిష్టమైన రక్షణ కల్పించి, ఇలాంటి ఘటనలు దేశంలో మరల పునరావృతంకాకుండా చూడాలని వామపక్ష పార్టీల నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి ఎండి.యాకుబ్, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శి పేరబోయిన కిరణ్ కుమార్, సిపిఐ (ఎం) పట్టణ కార్యదర్శి జమ్ముల శ్రీను, నాయకులు గణపురం లక్ష్మణ్, పరశురాం, ముద్రబోయిన వెంకన్న, బొల్లు వెంకన్న, కుమార్, శ్రీశైలం, కందులయాకయ్య మహేష్, కొమరెల్లి, రాములు, వెంకన్న, రవి, భాస్కర్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతులకు అత్యధికంగా రుణమాఫీ

డీసీసీబీ డైరెక్టర్, తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్ హరి ప్రసాద్



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

కాంగ్రెస్ ప్రభుత్వంలోని రైతులకు అత్యధికంగా రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కిందని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజశేఖర్ రెడ్డి రుణమాఫీ చేసి రైతులను ఆదుకున్నాడు.నేడు రేవంత్‌రెడ్డి రూ.2 లక్షల రుణమాఫీ చేసి ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ఒకేసారి రూ. 2లక్షల రుణమాఫీ చేశారని రుణమాఫీపై బిఆర్ఎస్ పార్టీలు మాట్లాడే నైతిక అర్హత లేదని వరంగల్ డిసిసిబి డైరెక్టర్, తొర్రూరు పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ విమర్శించారు. సోమవారం పిఎసిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేస్తామని మాయమాటలు చెప్పి మోసం చేశారని, ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలలో రూ.లక్షలు ఒకేసారి రుణమాఫీ చేశాడని,రైతుల కళ్ళలో ఆనందం చూడడమే రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతిపక్షాలు రుణ మాఫీపై దుష్ప్రచారాలు చేయడం సిగ్గుచేటన్నారు. తాను 2020 లో పిఎసిఎస్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి సొసైటీ అభివృద్ధికి కృషి చేశానని, గోదాం ఏర్పాటు చేసి 26 ప్యాడి సెంటర్లు ఏర్పాటు చేసి సొసైటీ అభివృద్ధికి కృషి చేశానని తెలిపారు. అప్పటి కలెక్టర్ గౌతమ్ సహకారంతో ఎకరం ప్రభుత్వ భూమిలో భవనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

త్వరలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో రైస్ మిల్లు, పెట్రోల్ బంకు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తొర్రూరు డిసిసిబి బ్యాంక్ లో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఎల్‌టిలోన్స్ నుండి క్రాఫ్ట్‌లోన్‌గా రైతులకు న్యాయం చేశామన్నారు. 8 వేల మంది ఖాతాదారులు ఉన్నారని, రూ.1 లక్షలోపు 685 మంది రైతులకు రుణమాఫీ అయిందని, రూ.1.5 లక్ష లోపు 152మాఫీ వచ్చిందని మరో 152 మంది రైతులకు రావాలని,రూ.2 లక్షల లోపు 33 మంది రైతులకు మాఫీ అయిందని, మరో 80 మందికి రుణమాఫీ కావాల్సి ఉందన్నారు. సుమారు 800 మందికి రుణమాఫీ అయిందని, ఇంకా 600 మందికి రుణమాఫీ కావాల్సి ఉందన్నారు. ఇప్పటివరకు రూ.15 కోట్ల 21లక్షల పైగా రుణమాఫీఅయిందన్నారు. కొంత మంది రైతులకు వివిధ బ్యాంకులలో ఖాతా ఉండడం వల్ల వాటిని సరిచేయడంతో ఆలస్యం అవుతుందన్నారు. రాబోయే రోజుల్లో తొర్రూరు సొసైటీ రూపు రేఖలు మార్చి రైతులకు రుణాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. రైతులు ప్రతిపక్షాలు చేసే దుష్ప్రచారాలను నమ్మి మోసపోవద్దు అని అన్నారు. ఈ సమావేశంలో సిబ్బంది వెలుగు సంతోష్, ఎస్.యాకయ్య పి.శ్రీకాంత్, కె.అనిల్, ఆర్. నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రక్షాబంధన్ పర్వదిన వేడుకలు









నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం ఉదయం 8 గంటలకు మంద కొమురమ్మా కాలనీలో ప్రజాహృదయం స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో 6వ సంవత్సరం ఒక సంప్రదాయ ప్రకారం చెట్లకు పసుపు కుంకుమలు పెట్టీ రాఖీలు కట్టి వక్ష వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకతి ప్రేమికుడు దైద వెంకన్న, ఎంఎస్పి జాతీయ నాయకులు పిరయ్యలు మాట్లాడుతూ భావితరాల కోసం 16 ఏళ్ళుగా పూర్తిస్థాయిలో మొక్కలు నాటుకుంటూ ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు ఎండీ రజియా, కైక, పద్మ, సునిత, యాకమ్మ సౌమ్య గుండెల సరిత, ఎండీ పాష, కృష్ణవేణి, వెంకన్న, చంద్రశేఖర్, భిక్షపతి, రమా పాల్గొన్నారు.

రూరల్ ఎస్పై కి రాఖీ కట్టిన రాజయోగిని

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయినటువంటి రాఖీ పండుగను సోమవారం మాహబూబాబాద్ స్థానిక బ్రహ్మకుమారి సంస్థలో ఇంచార్జ్ రాజయోగిని సుజాత ఘనంగా నిర్వహించారు. వేడుకలో పట్టణ సీఐ దేవేందర్, దీపిక పోలీస్ సిబ్బంది, డాక్టర్లు బీంసాగర్ ,చంద్రశేఖర్ రంజిత్ రెడ్డి, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్, ఎస్బిఐ, ఆంధ్ర బ్యాంక్ మేనేజర్లు నిమ్మ శ్రీనివాస్, సిబ్బంది,ఆర్టీసీ డిపార్ట్మెంట్ సూపర్వైజర్లతో పాటు డ్రైవర్లు, కండక్టర్లకు రాఖీలు కట్టి మిఠాయిలు పంపిణీ చేశారు. సంస్థ సభ్యులు చంద్రశేఖర్, సత్యనారాయణ, యాదగిరి , నర్సయ్య, యుగేందర్, శ్రీనివాస్, నరసింహచారి పాల్గొన్నారు.

తొర్రూరు : లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు లయన్ నవీన్ కుమార్ అధ్యక్షతన, స్థానిక వందేమాతరం ఫౌండేషన్ లో, అక్కాచెల్లెళ్లకు దూరంగా ఉంటున్న అన్న తమ్ముళ్ల రక్షాబంధన్, ప్రేమాభిమానాలకు దూరం కాకుండా ఉండటం కోసం లయన్స్‌క్లబ్ ఆఫ్ తొర్రూరు వారి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా రక్షాబంధన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ కిరణ్ కుమార్, అధ్యక్షుడు నవీన్ కుమార్, కోశాధికారి శంకర్, సహాయ కార్యదర్శి రవీందర్ రెడ్డి, ప్రతాపని వెంకటేశ్వర్లు, ఫౌండేషన్ నిర్వాహకులు రవీందర్ రావు, సిబ్బంది బ్రహ్మకుమారి నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : మండల వ్యాప్తంగా రక్షా బంధన్ వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. అక్కాచెల్లెళ్లు తమ సోదరులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ కొనుగోళ్లకు వచ్చిన మహిళలతో విక్రయ కేంద్రాల వద్ద సందడి నెలకొంది. ఈ మేరకు రాఖీ కట్టిన సోదరీమణులకు సోదరులు కానుకలు అందించారు. స్థానిక పోలీస్ స్టేషన్లలో సిఐ భూక్య రవికుమార్ కు, సిబ్బందికి మహిళా కానిస్టేబుల్ కనక లక్ష్మీ రాఖీ కట్టారు. అన్నా చెల్లెలు అనురాగానికి ప్రతీకగా రక్షాబంధన్ పండుగను నిర్వహించుకుంటామని సిఐ తెలిపారు.

కేసముద్రం రూరల్ : రాక్షబంధన్ పర్వదినాన్ని మండలంలోని ప్రజలు ఆనందోత్సహాల మధ్య సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేసముద్రం మండలంలోని అందరు అక్కా చెల్లెళ్లకు సమ్మిగౌడ్‌కు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమం లో తీగల సునీత, రేసు రాధా,మెంచు పద్మ ,శారద , ఉమా ,మాందాటి కళావతి, అనసూర్య , విమల ,కవిత , స్వాతి, సుశీల, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు రాఖీల సందడి

నవతెలంగాణ-మహబూబాబాద్



టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఆడబిడ్డలు రాఖీల మీద రాఖీలు కట్టారు హైదరాబాదులో కేటీఆర్ స్వగృహంలో రాఖీ పండుగ సందర్భంగా ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా మహబూబాబాద్ మాజీ ఎంపీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ రాఖీలు కట్టారు ఈ సందర్భంగా పరస్పరం స్వీట్లు తినిపించుకొని సందడి చేశారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2015లో కవితమ్మ టిఆర్ఎస్ లో చేరగా 2012లో డోర్నకల్ ఎమ్మెల్యేగా ఉన్న సత్యవతి రాథోడ్ టిఆర్ఎస్ లో చేరారు నాటి నుండి నేటి వరకు ఆ ఇద్దరూ ప్రతి ఏటా రాఖీ పౌర్ణమి నాడు కేటీఆర్ కు రాఖీలు కడుతున్నారు.

ఏవోగా బాధ్యతలు చేపట్టిన మహేందర్

నవతెలంగాణ-ఇనుగుర్తి



ఇనుగుర్తి మండలం నూతన వ్యవసాయ అధికారిగా భూక్య మహేందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల బదిలీతో నూతనంగా ఏర్పడిన ఇనుగుర్తి మండలనికి వ్యవసాయ అధికారిగా నియమింప పడ్డారు. వారికి మండలంలోని రైతులు, వివిధ పార్టీ నాయకులు, రైతు సంఘాల నాయకులు, ఫర్టిలైజర్ యాజమాన్యాలు స్థానిక రైతు వేదికలో శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం ఏఓ వెంకన్న, ఏఈఓ మురళి, ఏఈఓ భాస్కర్, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, మాజీ ఎంపిటిసి పింగిలి రజిత శ్రీనివాస్, గంజి రాజేందర్ రెడ్డి, పరుపాటి సంజీవరెడ్డి, యాకుబ్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, దేవేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, గుజ్జునూరి బాబు రావు, కొట్టం మహేందర్, గుండెబోయిన అశోక్, రామన్నారెడ్డి,మహంకాళి రామ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువతి మృతి

నవతెలంగాణ-దంతాలపల్లి



ఆకతాయి వేధింపులు తాళలేక యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్సపొందుతూ కోన ఊపిరితో కొట్టుమిట్టాడుతు రాఖీ పండుగకు ముందు రోజే తమ్ముళ్లకు రాఖీ కట్టి తనువుచాలించింది. యువతి కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం నర్సింహులపేట మండలం లాలి తండాకు చెందిన యువతి (17) కోదాడలో పాలిటెక్నిక్ చదువుతుంది. ఖమ్మంకు చెందిన యువకుడు ప్రేమిస్తున్నానని వేధించసాగాడు. దీంతో ఎవరికి చెప్పాలో తెలియక కుమిలి పోయిన యువతి పురుగుల మందు తాగింది. కుటుంబ సభ్యులు హాస్పటల్ లో చేర్పించగా చికిత్స పొందుతూ ఆదివారం చనిపోయింది. తన పరిస్థితి సీరియస్‌గా ఉందని గమనించిన యువతి తన తమ్ముడు, పెద్దనాన్న కుమారునికి శనివారమే రాఖీ కట్టి తమ్ముళ్లను దగ్గరకు తీసుకొని దుఃఖంలో మునిగిపోయింది. కాగా నర్సింహులపేట పోలీసులు వేధింపులకు పాల్పడిన ఆకతాయిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

సీతారామ ప్రాజెక్టు జలాలు ఏజెన్సీ ప్రాంతాలకు రాకుండా ప్రభుత్వం కుట్ర

నవతెలంగాణ-గార్ల



సీతారామ ప్రాజెక్ట్ జలాలు ఏజెన్సీ ప్రాంతాలకు రాకుండా రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందని సీతారామ ప్రాజెక్టు జలాల కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ, సిపిఐ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్‌లు అన్నారు. స్థానిక మంగపతిరావు భవనంలో సోమవారం గంగావత్ లక్ష్మణ్ నాయక్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు.2016 లో నాటి సిఎం కేసీఆర్ రోళ్లపాడు ప్రాజెక్టు కు శంకుస్థాపన చేశాడని ఈ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి కొత్తగూడెం, పినపాక, ఇల్లందు, మహబూబాద్, డోర్నకల్ నియోకవర్గాలకు పాజెక్టు నీళ్లు అందే వని అన్నారు. కాని నాటి డిజైన్ ను మార్చి రెండు పంటలు పండే నాగార్జున సాగర్ కు అనుసంధానం చేసి ఏజెన్సీ ఆదివాసి ప్రజలకు నష్టం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బయ్యారం చెరువును రిజర్వాయర్ చేయడం వలన గార్ల మండలం లో రెండు పంటలు పండే అవకాశం ఉన్నదని అన్నారు.ప్రాజెక్టు గురించి పోరాడే వివిధ పార్టీల నాయకులు, రైతు సంఘం నాయకులు మెమోరాండం ఇవ్వడానికి వెళ్తున్న సమయంలో అరెస్టులు చేయడం అప్రజాస్వామ్యం అని విమర్శించారు.ఈ సమావేశంలో జి.సక్రు, కత్తి సత్యం తదితరులు ఉన్నారు.

ప్రజల్ని మోసం చేసిన 'సమగ్ర కుటుంబ సర్వే"

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే ప్రజల్ని మోసం చేసిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ నా యకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య దర్శి శంతన్ రామరాజు అన్నారు. సోమవారం నాడు విలేకరుల సమావేశంలో నాటిసర్వే పోస్టర్‌ను ప్రదర్శించిన అనంతరం శంతన్ రామరాజు మాట్లాడుతూ 2014 ఆగస్టు 19న లక్షమంది ఉద్యోగులతో సమగ్ర కుటుంబ సర్వే జరిగిందన్నారు. ప్రజల ఆర్థిక స్థితిగతులతో పాటు భూములు, వాహనాలు, కోళ్లు పశువుల లెక్కలు సైతం సేకరించారన్నారు. ఈసర్వే ద్వారా తెలంగాణను బంగారు తెలంగాణ చేస్తానని ఎచ్చులు కొట్టిన కేసీఆర్ పదేళ్లు ఆఊసే ఎత్తలేదని వాపోయారు. వచ్చిన ఆరునెలల్లోనే ఆరు గ్యారంటీలను అమలుచేసిన ఘనత కాంగ్రె స్ పార్టీదైతే పదేళ్లు ప్రజలను దోచుకొని దాచుకున్న మోసపూరిత చరిత్ర బీఆరెస్ దే అని దుయ్యబట్టారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబడి తమ భవిష్యత్తుకు బంగారుబాట వేసుకోవాలన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఉండాలని పిలుపునిచ్చారు.

దళితుల భూముల జోలికి వస్తే రణరంగమే

నవతెలంగాణ-దంతాలపల్లి



దళితుల భూములను ఆక్రమించుకోవడానికి యత్నిస్తే రణరంగం తప్పదని మహాజన సోషలిస్టు పార్టీ జాతీయ నాయకుడు గుగ్గిళ్ల పీరయ్య హెచ్చరించారు. దంతాలపల్లి మండలం నిదానపురం గ్రామంలో దళితుల భూమిని సోమవారం సందర్శించి ఆ భూమిని ఆక్రమించుకున్న విధానాన్ని పరిశీలించారు. దళితుల భూములను కొంతమంది అదే కులానికి చెందిన దళారులు బీసీలకు కొమ్ము కాస్తూ దళితుల భూమిని కబ్జా చేయాలని చూస్తున్నారని దళితులకు చెందాల్సిన భూమి జోలికి వస్తే రణ రంగమేనని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అనేక ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరించారు.స్థానిక ఎస్సై కూడా అక్రమంగా కేసులు పెడితే సహించబోమని సరి అయిన విచారణ జరిపించి కేసుల్లో ముందుకు పోవాలని, అక్రమంగా వన్ సైడ్ కేసులు పెడితే సహించబోమని మాదిగ వర్గాలను కూడా ఏకం చేసి జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చాగంటి రమేష్, ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి, రజియా, వంగూరి వెంకటేశ్వర్లు, చేలగళ్ల వెంకన్న, కంది పాటి భిక్షం, రామరాజు, పద్మ, సుమిత్ర ,మధు ,వెంకన్న, నరేష్‌లు పాల్గొన్నారు.

పశువైద్యాధికారి నిర్లక్ష్యంతో పశుబీమా కోల్పోతున్న రైతు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

పశువైద్యాధికారి నోరులేని జీవాలకు వైద్య సహాయం చేసే డాక్టర్ ప్రభుత్వం జీతం తీసుకుంటూ రైతుల పశువులకు వైద్య చేసే జీవాలకు ప్రాణం పోసే అధికారి నేను నీ పశువుకు వైద్యం చేయను సీఎంకు చెప్పుకుంటావో పీఎంకు చెప్పుకుంటావో చెప్పుకో నేను మాత్రం నీ పశువుకు చనిపోయినట్టు సర్టిఫికెట్ ఇవ్వను అని తెగేసి చెప్పడంతో రైతు ఇబ్బందులు పడ్డ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే మండలంలోని వెల్లికట్టే గ్రామానికి చెందిన కొమ్ము యాకయ్య వ్యవసాయం చేస్తే గిట్టుబాటు కావడంలేదని తనకుండబడిన ఎకరం పొలంలో ఆవు పాల షెడ్డును ఏర్పాటు చేసుకొని ఐదు గోవులను సాధుతూ జీవనం గడుపుతున్నాడు. ఈ గోవులకు ఇఫ్కో టోక్యో అనే ప్రైవేట్ బీమా కంపెనీలో రూ.70 వేలకు ఇన్సూరెన్స్ కట్టాడు. ఈ ఐదు గోవులకు ఒకదానికి అనారోగ్యంతో ఇబ్బందులు పడుతుంటే నాంచారి మడూరు గ్రామానికి చెందిన వైద్య అధికారి రాంప్రసాద్ వచ్చి వైద్య పరీక్షలు చేసి మందులు ఇచ్చినా కూడా నయం కాక గోవు చనిపోయింది. దీంతో ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులకు ఫోన్ చేయగా చనిపోయినట్టు మండల పశువైద్యాధికారి వచ్చి పోస్టుమార్టం చేసి మరణ ధ్రువీకరణ పత్రం ఇస్తే ఇన్సూరెన్స్ వచ్చే విధంగా చూస్తామని కంపెనీ వారు చెప్పడంతో మండల పశువైద్యాధికారి మాధవికి దరఖాస్తు చేసుకోగా రైతు కొమ్ము యాకయ్యను 3 గంటలు నిల్చోబెట్టి నేను వైద్య పరీక్షలు చేయను అని చెప్పడంతో స్థానిక ప్రజాప్రతినిధి అయిన పిఎసిఎస్ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాదరావుకు తెలుపగా అతను వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ గోపికి చరవాణిలో ఫిర్యాదు చేయడంతో అతను జిల్లా జెడిఎకు తెలపడంతో అప్పటికప్పుడు గతంలో పనిచేసిన తేజావత్ వెంకన్న కు చెప్పి వైద్య పరీక్షలు చేసి సర్టిఫికెట్ ఇప్పించారు. వైద్య పరీక్షలు చేయని మండల పశు వద్యాధికారి మాధవిపై స్థానికులు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి పశువైద్యాధికారి తొర్రూర్ మండలానికి అవసరమా ? రైతులకు, పశువులకు న్యాయం చేయని అధికారులు వెంటనే ప్రభుత్వానికి సరెండర్ చేసి కొత్త అధికారిని నియమించాలని మండల రైతులు కోరుతున్నారు.

వైద్య అధికారి నిర్లక్ష్యంతో భీమా కోల్పోయే ప్రమాదం ఫ

కోమ్ము యాకయ్య, రైతు గ్రామం వెల్లి కట్టే



నేను గతంలో వ్యవసాయం చేసి ఇబ్బందుల వల్ల నా కుండబడిన పొలంలో ఐదు గోవులతో షెడ్డు ఏర్పాటు చేసుకొని గోవులను సాగుతున్న క్రమంలో ఒక గోవు తీవ్ర అనారోగ్యంతో వైద్య పరీక్షలు చేసిన చనిపోయింది చనిపోయిన గో వు పోస్టుమార్టం చేసి సర్టిఫికెట్ మరణ ధ్రువీకరణ పత్రం ఇవ్వమంటే నేను ఇవ్వను ఏం చేసుకుంటావో చేసుకో అని ఎవరు చెప్పినా చేయకపోవడంతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో గతంలో పనిచేసిన డాక్టర్ వెంకన్న వచ్చి పరీక్షలు చేసి దవీకరణ పత్రం ఇచ్చాడు మండల పశువైద్యాధికారి మాధవి నీ తప్పించి నూతన అధికారిని రప్పించాలని రైతు కోరారు.

నేడు లక్నవరం సరస్సును సందర్శించడానికి వస్తున్న మంత్రులు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన లక్నవరం సరస్సును సంద ర్శించేందుకు మంగళవారం మంత్రులు సీతక్క, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావులు వస్తున్నారని ఘనస్వాగతం పలకాలని మండల నాయకులకు పాడు వెంకటకష్ణ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో వెంకటకృష్ణ మాట్లాడుతూ మంగళవారం మధ్యాహ్నం 02:00 గంటలకు గోవిందరావుపేట మండలం లక్నవరం సరస్సును సందర్శించడానికి తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క , దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ , అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మహబాద్ ఎంపీ బలరాంనాయక్ విచ్చే స్తున్నారు. గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయ కులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయ కులు, మహిళా నాయకురాలు, కార్య కర్తలు, అభిమానులు అందరూ హాజరయి వారికి ఘనస్వాగతం పలకాలని కోరుతున్నానని తెలిపారు.



సఫాయి మిత్రలతో ఘనంగా రక్షాబంధన్

సానిటరీ ఇన్స్పెక్టర్ అర్ ప్రశాంతి

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహానగర పాలక సంస్థ రెండవ డివిజన్ గుండ్ల సింగారంలో సఫాయి మిత్రలతో రక్షాబంధన్ పండుగ సందర్భంగా సఫాయి కార్మికులు అందరూ కలిసి ప్రశాంతి సానిటరీ ఇన్స్పెక్టర్‌తో ఆనందోత్సవాల మధ్య ఘనంగా రక్షాబంధన్ పండుగ జరుపు కున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పండుగలో, సఫాయి మిత్రలు మన జీవితాల్లో ముఖ్యమైన పాత్ర పోషిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రశాంతి సానిటరీ ఇన్స్పెక్టర్ సఫాయి మిత్రల మణికట్టుపై రక్షా బంధన్‌ను కట్టి సఫాయి మిత్రలకు మిఠాయిలు అందజేశామన్నారు. ఈ సందర్భంగా సఫాయి కార్మికులకు ప్రతిరోజు ప్రజలకు పరిసరాలు పరిశుభ్రత తడి చెత్త పొడి చెత్త, హానికరమైన చెత్తపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు, సఫాయి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : రాఖీ పౌర్ణమి వేడుకలను మండలంలోని 30గ్రామాల ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. అక్క చెల్లెళ్లు తమ తోడబుట్టిన అన్నదమ్ములకు రాఖీలు కట్టి తమ ఆప్యాయత అనురాగాలను పంచుకున్నారు. రాఖీలు కట్టిన అక్క చెల్లెళ్లకు అన్నదమ్ముళ్ల వివిధ రకాల కానుకలను అందించారు. దీంతో గ్రామాల్లో రాఖీ పౌర్ణమి సందడి వాతావరణం కల్పించింది.

అడ్వకేట్ పై దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలి

అడ్వకేట్స్ ప్రొటెక్షన్ ఆక్ట్ అమలు చేయాలి

నవతెలంగాణ-ములుగు

సంతోష్ అడ్వకేట్ పై దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేసి, అడ్వకేట్స్ ప్రొటెక్షన్ ఆక్ట్ అమలు చేయాలని సోమవారం ములుగు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మస్రగానీ వినయ్‌కుమార్ కన్నోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ కూకట్‌పల్లి,హైదరాబాద్ కోర్టులో ప్రాక్టీసు చేస్తున్న పి సంతోష్ అనే న్యాయవాది పైన బోరబండ పోలీస్‌స్టేషన్‌లు ఎస్సై కానిస్టేబుల్లు సంతోష్ న్యాయవాది నివాసం ఉంటున్న ప్రాంతంలో బెల్టషాప్ నడిపిస్తున్న వారిపై మాకు ఎందుకు సమాచారం ఎందుకు ఇవ్వలేదని, నీకు సోషల్ రెస్పాన్స్ లేదంటూ దాడి చేసి గాయపర్చి దురుభాషా పదజాలంతో ఇబ్బందులకు గురిచేశారన్నారు. పోలీసుల దౌర్జన్యాన్ని ములుగు బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తు న్యాయవాదులు అందరు విధులను బహిష్కరించి, ములుగు జిల్లా కోర్టు ముందు తరుచుగా న్యాయవాదులపై దౌర్జన్యం చేసిన పోలీసులపై కేసు నమోదు చేయడం కాదని, పోలీస్‌లను సస్పెండ్ చేసి, సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. వెంటనే అడ్వకేట్ ప్రొటెక్షన్ ఆక్ట్ అమలు చేయాలని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నర్సిరెడ్డి, వెంకటేశ్వర్‌రావు, బి. చంద్రయ్య, భిక్షపతి, కొండి రవీందర్, సారంగపాని, చిరంజీవి, బి.ప్రతాప్, అశోక్, రాజేందర్, విజయ్ కుమార్, మన్ సూర్ అలీ,ప్రణయ్, సంజీవ, మహిళ న్యాయవాదులు అర్చన, నవత, రజిత తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను శీఘ్రగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వ హించిన ప్రజావాణి కార్య క్రమంలో వినతులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద, డిఆర్డిఓ కౌస ల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓ కృష్ణవేణితో కలిసి స్వీక రించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా నేటి ప్రజావాణిలో 19 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. ఈ సందర్భంగా ప్రజావాణిలో స్వీక రించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు సిఫారసు చేస్తూ మానవతా దక్పథంతో త్వరితంగా పరిష్కరించాలని సూచించారు. పరిష్కరించుటకు వీలులేని పక్షంలో దరఖాస్తు దారుడికి అర్థమయ్యేలా వివరించి అందుకు గల కారణాలను స్పష్టంగా తెలియచేయాలన్నారు. ప్రజావాణిలో దరఖాస్తులు మొత్తం 19రాగా అందులో 7వినతులు రెవెన్యూ సమస్యలకు, మిగిలిన వివిధ శాఖలకు సంబంధించిన వినతులు వచ్చాయి. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్ పాల్గొన్నారు.



బల్దియాలో ప్రజావాణికి 33వినతులు

ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ 9, హెల్త్, సానిటేషన్ 4, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) 2,టౌన్ ప్లానింగ్18 మొత్తం 33 వినతులు వినతిదారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎస్‌ఈ రాజయ్య, డిసిపి రవీంద్ర, డిప్యూటీ కమిషనర్ రవీందర్, డిఎఫ్ఓ శంకర్ లింగం, వెటర్నరీ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

గడువులోగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

ఎంఏ,యుడి ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్

నవతెలంగాణ-వరంగల్

నిర్దిష్ట గడువులోగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలని మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ అన్నారు. సోమవారం ఆయన సిడిఎంఏ విపి గౌతమ్ తో కలిసి హైదరాబాద్ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎల్ఆర్ ఎస్, స్వయం సహాయక మహిళా బందాల బ్యాంక్ లింకేజీలో పురోగతి, మహిళ శక్తి క్యాంటీన్ల ఏర్పాటు, స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం, వీధి కుక్కల వల్ల జరిగే ముప్పు తదితర అంశాలపై సమీక్షించారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్‌హాల్ నుండి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎల్ఆర్ఎస్ నిర్వహణ విధానం గురించి తెలియజేస్తూ ఎల్1 ఎల్2 ఎల్3 లాగిన్‌లకు రెవిన్యూ, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్ విభాగాల సిబ్బందికి అందించామని, ఈ విభాగాలు సమన్వయంతో ఎల్ఆర్ఎస్ పరిధిలో ఉన్న భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి స్వీకరించిన దరఖాస్తులను నిబంధనల మేరకు ఉన్నాయో నిర్ధారణ జరిపి ఎల్2 లెవెల్ కు పంపించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే మాట్లాడుతూ 3 విభాగాలను సమన్వయ పరుస్తూ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల క్షేత్ర స్థాయి పరి శీలనకు 12 బందాలను



ఏర్పాటు చేయడం జరి గిందని, సర్వే నంబర్ ల వారిగా దరఖాస్తుల పరిశీలన చేపడతామని తెలిపారు.బల్దియా పరిధి కి సంబంధించి 11 లక్షల మొక్కలు నాటడం లక్ష్యం కాగా ఇప్పటి వరకు బ్లాక్ ప్లాంటేషన్ హెూం స్టెడ్ ప్లాంటేషన్ కలిపి 8లక్షల మొక్కలు నాటినట్టు తెలిపారు. గ్రేటర్ వరంగల్‌లో ప్రస్తుతం ఒక ఏబీసి కేంద్రం అందుబాటులో ఉందని ఇక్కడ ప్రతి నిత్యం 25-30 వీధి కుక్కలకు సంతాన నియంత్రణ ఆపరేషన్లు జరుగుతున్నాయని, ఇదే ఆవరణలో మరో కేంద్రం ఏర్పాటు కు పనులు ప్రారంభించామని, 20రోజుల్లో పూర్తి చేసి ఆపరేషన్ లు ప్రారంభిస్తామని తెలిపారు. జిడబ్ల్యూ ఎంసీ ఈ ఆర్థిక సంవత్సరం రూ.108 కోట్ల స్వయం సహాయ క సంఘాలకు బ్యాంక్ రుణాలు లక్ష్యం కాగా, ఇప్ప టివరకు రూ.47కోట్ల రుణం అందించడం జరిగిం దన్నారు.ఈ కార్యక్రమం లో ఇంఛార్జి సిపి రవీంద్ర, సిఎంహెచ్ ఓ డా.రాజేష్, హెచ్ఓ రమేష్, టిపిఆర్ ఓ కోల రాజేష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొ న్నారు.

బీజేపీ రాయపర్తి మండల అధ్యక్షుడిగా అనిల్

నవతెలంగాణ-రాయపర్తి

బీజేపీ మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన నూనె అనిల్ యాదవ్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన అనిల్‌యాదవ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి ఏబీవీపీ మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అనేక కార్యక్రమాలు చేపట్టి బాధ్యతయుత స్థాయిలో సేవలందించి నట్లు తెలిపారు. ముఖ్యకార్యకర్తగా ఉంటూ విద్యార్థులను సంఘటితం చేస్తూ విద్యార్థుల సమస్యలపై పోరాటం చేసినట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ రాష్ట్ర ప్రభుత్వ పనితీరును ఎప్పటికప్పుడు ఎండగాడుతూ పార్టీ బలోపేతం కోసం కష్టపడినట్టు తెలిపారు. తనపై నమ్మకంతో మండల బాధ్యతను అప్పగించిన జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి, ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్, జిల్లా నాయకుడు గడ్డం నరేందర్, బీజేవైఎం నాయకులకు కార్య కర్తలకు ధన్యవాదాలు తెలిపారు.



కసాయి కాంగ్రెస్ గుండాల చేతిలో నెలకొరిగిన ఎర్ర మందారం

నేడు సిపిఎం అధ్వర్యంలో రావూజీ 19వ వర్ధంతి

నవతెలంగాణ-గార్ల

అలుపెరుగని పోరాట యోధుడు, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు, గిరిజన సంఘం జిల్లా నాయకులు ఇస్లావత్ రావూజీ మనకు భౌతి కంగా దూరమై నేటికి 19ఏండ్లు. మండల పరిధిలోని బుద్దా రం పంచాయతీ వెంక టా పురం గ్రామానికి చెందిన పేద గిరిజన కు టుంబంలో జన్మించిన ఇస్లా వత్ రావూజీ 1988 లో ఎస్ ఎఫ్ ఐ లో చురుకైన పాత్ర పోషించారు. ఇదే పంచాయతీకి చెందిన అమరులు తాళ్లూరి నరసింహారావు, పోటు వీరభద్రంల సహకారంతో, నేటికీ కమ్యూనిస్టు ఉద్యమం లో పని చేస్తున్న కందునూరి ఈశ్వర్ లింగం, మేదరమెట్ల గిరి ప్రసాద్ ల ప్రోత్సాహంతో ఉద్యమంలో కి వచ్చిన రావూజీ గిరిజన లకు అండగా, అణగారిన వర్గాల ప్రజలకు నిరంతరం అండగా నిలిచారు .వెంకటా పురం తండా, కంసాలి తండా, బుద్దారం తండా లలో గిరిజనులు, అట్టడుగు వర్గాల ప్రజల సమస్యలపై అనునిత్యం ఉద్యమాలు చేప డుతూ ఆదర్శ కమ్యూనిస్టు గా ఈ ప్రాంతంలో ప్రజలకు సుపరిచితుడు గా నిలిచిన తాళ్లూరి నరసింహారావు (నర్సయ్య) తరువాత అంతటి పేరు ప్రఖ్యాతులు పొందిన కమ్యూనిస్టు నాయకులు రావూజీ.ఈ పంచాయతీ లో ఉప సర్పంచ్‌గా ఎన్నుకోబడిన రావూజీ ఉద్యమానికి మరింత పదును పెడుతూ గిరిజనులు, ప్రజలను ఏకం చేసి ఈ ప్రాంతంలో ఆక్రమణ లో ఉన్న ప్రభుత్వ భూములను వెలికి తీస్తూ ఉద్యమాన్ని ఉదతం చేసి ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి కుసుకు లేకుండా చేశారు. 2001,2006లో వరుసగా పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ గా సిపిఎం పార్టీ గెలు పొందడంతో కాంగ్రెస్ పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారింది.ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ గుండాలు రావూజీని చంపడమే లక్ష్యంగా పెట్టుకుని నమ్మించి గ్రామ శివారులో పాశవికంగా హత్య చేశారు. భౌతికంగా ఆయన లేనప్పటికీ నర్సయ్య, రావూజీ నాయకత్వంలో పేదలకు పంచిన భూములు,ఇండ్ల స్థలాలు ఇప్పటికే పలువురికి మార్గదర్శకంగా ఉన్నాయి.



-నేడు సిపిఎం అధ్వర్యంలో వర్ధంతి వేడుకలు

వెంకటాపురం క్రాస్ రోడ్డు లో అమరజీవి ఇస్లావత్ రావూజీ స్థూపం వద్ద నేడు సిపిఎం అధ్వ ర్యంలో 19వ వర్ధంతిని సిపిఎం, గిరిజన సంఘాల అధ్వర్యంలో ఘనంగా నిర్వ హించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రావూజీ వర్ధంతి సభకు ప్రజలు, పార్టీ నాయకులు, గిరిజనులు, రావూజీ అధ్వర్యంలో జరిగిన పోరాటం ద్వారా భూములు,ఇండ్లు పొందిన లబ్ధిదారులు రావూజీ వర్ధంతి సభలో పాల్గొని నివాళులు అర్పించాలని కోరారు.

జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదా

- 12 హామీలతో ఎన్‌సి మ్యానిఫెస్టో విడుదల



శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు నేపథ్యంలో నేషనల్ కాన్ఫరెన్స్ సోమవారం తన మ్యానిఫెస్టో విడుదల చేసింది. ఆర్టికల్ 370 పునరుద్ధరణ, జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్ర హోదా, 2000లో అప్పటి అసెంబ్లీ ఆమోదించిన స్వయం ప్రతిపత్తి తీర్మానాన్ని అమలు చేయడం.. వంటి 12 హామీలను మ్యానిఫెస్టోలో పొందుపర్చింది. పార్టీ కార్యాలయంలో ఇతర నాయకులతో కలిసి పార్టీ ఉపాధ్యక్షులు ఒమర్ అబ్దుల్లా మ్యానిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ నెరవేర్చగల హామీలను మాత్రమే ఇస్తుందని అన్నారు. జమ్ముకాశ్మీర్‌లో సెప్టెంబరు 18, సెప్టెంబరు 25, అక్టోబర్ 1న మూడు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అక్టోబర్ 4న ఫలితాలు ప్రకటించనున్నారు.

హైదరాబాద్లో జెకెఎ ఇండియా 50వ సంవత్సరాల వేడుకలు



నవతెలంగాణ-హైదరాబాద్

జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా (జెకెఎఐ) తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకమైన ఇన్విటేషనల్ ఇంటర్నేషనల్ కరాటే టోర్నమెంట్ 2025 కి భారత్ ఆతిథ్యం ఇవ్వనుందని ప్రకటించింది. 2025 జనవరి 18 నుంచి 22 వరకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఈ టోర్నీ జరగనుంది. ప్రపంచవ్యాప్తంగా 3000 మంది పార్టిసిపెంట్లు ఇందులో పాల్గొననున్నారు. ఈ ఈవెంట్‌కు జెకెఎ ఇండియా, షిహాన్ ఆనంద్ రత్న మద్దతు ఇస్తున్నారు మరియు జెకెఎఐతెలంగాణ రాష్ట్రం ద్వారా సెన్సై రాపోలు సుదర్శన్, చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ - జెకెఎఐ టీఎస్ మరియు సెన్సై దయానంద్ కుమార్, చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ - సెన్సై దయానంద్ కుమార్ పర్యవేక్షణలో జెకెఎఐతెలంగాణ రాష్ట్రం ద్వారా నిర్వహించబడనుంది జెకెఎఐ మూడు టోర్నమెంట్‌లను కూడా ప్రకటించింది 42వ జెకెఎ ఇండియా నేషనల్ కరాటే టోర్నమెంట్ 2025. 17వ ఆల్ ఇండియా జెకెఎఐ క్యూ లెవల్ కరాటే టోర్నమెంట్ 2025, 12వ ససాకి, షోయిచి, మెమోరియల్ సీనియర్స్ నేషనల్ కరాటే టోర్నమెంట్ 2025.

డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాల విజృంభణ

నవతెలంగాణ-హైదరాబాద్



ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని చాలా ప్రాంతాలలో వర్షాల వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు విజృంభిస్తున్నాయని మెడికల్ సేఫ్టీ సైన్సెస్ (ఇండియా) రెస్టోరేటివ్ అండ్ డైజెస్టివ్ హెల్త్ (ఏపీఏసీ), కెన్‌వ్యూ హెడ్ డాక్టర్ ప్రీతి ఠాకోర్ తెలిపారు. తెలంగాణలో డెంగ్యూ కేసులు గణనీయంగా పెరిగాయన్నారు. జూన్‌లో 1078, జూలైలో 800 కేసులు నమోదయ్యాయని వివరించారు. అధిక వర్షపాతం, తేమతో కూడిన వాతావరణం దోమల సంతానోత్పత్తికి అనువైన పరిస్థితులను సృష్టిస్తాయన్నారు. ఇది అటువంటి వ్యాధుల వ్యాప్తికి దారితీస్తుందన్నారు. డెంగ్యూ వైరస్ వల్ల వస్తుందన్నారు. మలేరియా పరాన్నజీవి వల్ల వస్తుందన్నారు. ఈ రెండూ దోమల కాటు ద్వారా వ్యాపిస్తాయన్నారు. టైఫాయిడ్ బ్యాక్టీరియా వల్ల వస్తుందన్నారు. సాధారణంగా కలుషితమైన ఆహారం లేదా నీటి ద్వారా ఇది వ్యాపిస్తుందన్నారు. ఈ వ్యాధులు ఉష్ణమండల జ్వరాలుగా సూచించబడతాయని తెలిపారు. దీని ఫలితంగా అధిక జ్వరం వస్తుందన్నారు. ఇది చెమటలు పెరగడానికి, వేగంగా శ్వాస తీసుకోవడానికి దారితీస్తుందన్నారు. దీని ఫలితంగా గణనీయమైన ద్రవం నష్టం జరుగుతుందని తెలిపారు. సోడియం, పొటాషియం వంటి కీలకమైన ఎలక్ట్రోలైట్‌ల క్షీణత ఏర్పడుతుందని పేర్కొన్నారు.

అమెజాన్ ఇండియాలో సుప్రియ విధులు..

నవతెలంగాణ-హైదరాబాద్

దేశానికి విశిష్టమైన సేవ చేసిన అనంతరం సైనిక అనుభవజ్ఞులు తరచూ విభిన్నమైన కెరీర్ మార్గాలను ఎంచుకుని, అందులో రాణించేందుకు తమ ప్రత్యేక నైపుణ్యాలు, సేవల్లో పొందిన అనుభవాలను వినియోగించుకుంటారు. అమెజాన్ ఇండియాలో, ఈ అసాధారణమైన ప్రతిభావంతులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. కంపెనీలో ప్రభావంతమైన విధులకు సైనిక సేవల నుంచి సాఫీగా మారడానికి ఉద్దేశించిన అంకితమైన కార్యక్రమాలను ద్వారా అందిస్తుంది. అటువంటి మార్పులు కార్పొరేట్ రంగంలో గణనీయమైన సహకారానికి ఎలా దారితీస్తాయో సుప్రియ ప్రయాణం ఉదాహరణగా నిలుస్తుంది. నూతన వాతావరణంలో ఆవిష్కరణలు, విజయాన్ని సాధించడంలో సైనిక నైపుణ్యపు విలువను ఆమె ప్రదర్శిస్తున్నారు. సుప్రియ ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో విధుల్లో చేరేందుకు ముందుగా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్‌లో బ్యాచిలర్ ఆఫ్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. విధుల్లో ఉన్నప్పుడు ఏరోనాటికల్ ఇంజనీరింగ్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా పూర్తి చేశారు. ఆమె తన జీవితంలో మహోన్నతమైన సేవలు చేయాలన్న ఉద్దేశంతోనే ప్రతిష్టాత్మకమైన భారతీయ వైమానిక దళంలో సాంకేతిక శాఖలో చేరేలా చేసింది. మానవరహిత వైమానిక వాహనాలు, మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల నిర్వహణలో ఆమె ప్రత్యేకత కలిగి ఉన్నారు. ఆమె తన విధుల్లో క్లిష్టమైన ప్రదేశాలు, భారీ-స్థాయి కార్యకలాపాలలో సంక్లిష్టమైన సర్వీసింగ్, నిర్వహణ పనులను నిర్వహించారు.

డైమ్లెర నుంచి అత్యాధునిక మెకాట్రానిక్స్ ల్యాబ్ ప్రారంభం

నవతెలంగాణ-హైదరాబాద్

డైమ్లెర్ ట్రక్ ఏజీ పూర్తి-యాజమాన్య అనుబంధ సంస్థ డైమ్లెర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్ నేడు తన ఒరగడమ్ ఫెసిలిటీ లోపల కొత్త అత్యాధునిక మెకాట్రానిక్స్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. ఈ ల్యాబ్ సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్చర్ వెరిఫికేషన్ మరియు ధ్రువీకరణ సామర్థ్యాలను గణనీయంగా పెంచుతుంది. సంప్రదాయ పద్ధతులతో పోల్చినప్పుడు 70-80% మేర ఖర్చు సామర్థ్యాలను నిర్ధారిస్తుంది. ల్యాబ్‌లో అందుబాటులో ఉంచిన చురుకైన మెథడాలజీలు క్లోజ్-లూప్ ఫీడ్‌బ్యాక్ సిస్టమ్ ద్వారా సాఫ్ట్‌వేర్ బగ్‌లను వేగంగా గుర్తించి, పరిష్కరించడాన్ని సరళం చేస్తుంది. ఇంతకుముందు వారాలు మరియు నెలలు పట్టే పరీక్ష మరియు ధృవీకరణ పద్ధతులు ఇప్పుడు కొద్ది రోజుల్లోనే పూర్తవుతాయి. తద్వారా నాణ్యత, పరీక్షా ప్రక్రియల సామర్థ్యాన్ని బాగా మెరుగుపడుతుంది.

తెలంగాణలో టాటా జెమినీ టీ నాణ్యతపై అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-హైదరాబాద్

తెలంగాణలో ఎక్కువ మంది అభిమానించే టీ బ్రాండ్, టాటా టీ జెమినీ, టీ నాణ్యత ఆవశ్యకత తెలపటంతో పాటుగా ప్యాకెట్ల రూపంలో కాకుండా కల్తీ లేదా రంగుతో కూడి వదులుగా విక్రయించే టీ వల్ల కలిగే నష్టాల గురించి వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు ఒక కార్యక్రమంను ప్రారంభించనుంది. దేశవ్యాప్తంగా అనేక మార్కెట్లలో కల్తీ లేదా రసాయనిక రంగు టీలు సర్వసాధారణం అయ్యాయి. "టీ (పూర్తి ఉత్పత్తి/ తయారు చేసిన టీ)లో అప్పుడప్పుడు అనుమతించబడని అదనపు రంగు పదార్థాలు ఉంటాయి, వీటిని కల్తీ టీ అని పిలుస్తారు. అప్పుడప్పుడు నివేదికలు వెల్లడించే దాని ప్రకారం ప్రమాణాలు తక్కువగా వుండే టీ ఆకులకు బిస్మార్క్ బ్రౌన్, పొటాషియం బ్లూ, పసుపు, నీలిమందు, ప్లంబాగో మొదలైన రంగులు కలుపుతున్నారని సూచిస్తున్నాయి. ఇవి ఉత్పత్తికి కొంత ఇష్టమైన రంగు లేదా మెరుపును అందించడానికి తోడ్పడతాయి." విశ్వసనీయ బ్రాండ్ నుండి సురక్షితమైన, అధిక-నాణ్యత కలిగిన ప్యాకేజ్డ్ టీ వైపు మారడాన్ని ప్రోత్సహించడం, అటువంటి పద్ధతుల దుష్ప్రభావాల గురించి వినియోగదారులకు అవగాహన కల్పించడం టాటా టీ జెమిని లక్ష్యం.

ఫార్మా కాలుష్య కుంపటి !

- సంగారెడ్డిలో 2003.. మెదక్‌లో 900 ఎకరాలు
- దప్పూరులోనే 1465 ఎకరాల పంట భూములు మాయం
- ప్రాణాలు పోయినా భూములివ్వబోమంటున్న రైతులు
- రెండు పంటలు పండే భూములుపోతే బతికేదెట్ల..
- నిమ్జ్ పేర రాని కంపెనీలకు వేల ఎకరాలు లాక్కుండ్రు
- ఇప్పటికే కాలుష్యభూతంలో సంగారెడ్డి జిల్లా
- నవతెలంగాణ బృందం పరిశీలన...



'ఏటా రెండు పంటలు పండే బంగారం లాంటి నల్లరేగడి భూమి మాది. 11 ఎకరాల్లో రెండు బావులు, ఒక బోరు ఉండటంతో పత్తి పండిస్త. పైరు ఏపుగా పెరిగిన సంబరంలో ఉండగా సర్వే అంటూ భూమిలోకి వచ్చిండ్రు. ఇదేమిటని అడిగితే ఇక్కడ కంపెనీలొస్తయి నీ భూమంతా తీసుకుంటరని చెప్పిండ్రు. తరాలుగా భూమే జీవనాధారంగా బతికే మాకు దాన్ని లేకుండా చేస్తే బతికేదెట్ల..? ప్రాణం పోయినా భూమివ్వం. ఎకరం కోటి పలుకుతోంది. రెండు పంటలు పండితే కుటుంబం గడుస్తుంది. ఎవడో కంపెనీ పెడ్తంటే మా భూములెందుకివ్వాలి' ఇదీ..! దప్పూరుకు చెందిన రైతు బుర్షు అరుణ్‌గౌడ్ ఆవేదన.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పసిడి పంటలు, పాడి పశువులతో ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా ఉన్న పచ్చని పల్లెల్లో ఫార్మా కంపెనీల కాలుష్య కుంపటిని రగిలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకుంది. దీనికోసం రెండు పంటలు పండే ఖరీదైన భూముల్ని అప్పనంగా లాగేసుకుంటారన్న వార్తలతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఇప్పటికే గత పాలకులు లేని కంపెనీలకు నిమ్జ్ పేర వేల ఎకరాల్ని లాక్కున్నారు. మళ్లీ అదే ప్రాంతంలో రెండు వేల ఎకరాల్ని సేకరించేందుకు ప్రస్తుత పాలకులు సర్వే చేపట్టారు. ఇప్పటికే ఫార్మా కంపెనీలు వెదజల్లే కాలుష్యంతో సంగారెడ్డి, పటాన్‌చెరు ప్రాంత ప్రజలకు ఊపిరాడటం లేదు. తాజాగా జహీరాబాద్ ప్రాంతంలో కంపెనీల పేర మూడూర్లను మింగనున్నారు. సంగారెడ్డి జిల్లాలో 2003, మెదక్ జిల్లాలో 900 ఎకరాల్ని ఫార్మా క్లస్టర్ల కోసం సేకరించాలని అధికారులు ప్రతిపాదించారు. భూముల్ని గుర్తించేందుకు సర్వే చేపట్టారు. ఏండ్ల తరబడి మట్టినే నమ్ముకొని బతుకుతున్న తమను కంపెనీలు పెట్టి వెళ్లగొడితే బతికేదెట్ల..? అని ఆ ప్రాంతాన్ని నవ తెలంగాణ బృందం సందర్శించినప్పుడు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

10 ఫార్మా క్లస్టర్లు.. 20 వేల ఎకరాలు

రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ ఫీల్డ్ ఫార్మా క్లస్టర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో 9 జిల్లాల్లో 20 వేల ఎకరాల్ని సేకరించి 10 ఫార్మా క్లస్టర్లను ఏర్పాటు చేయనుంది. వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, మేడ్చల్, మల్కాజిగిరి, యాదాద్రిభువనగిరి, నల్లగొండ జిల్లాల్లో ఫార్మా క్లస్టర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. విదేశీ పర్యటనలో అంతర్జాతీయ ఫార్మా కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరిపిన సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు కావాల్సిన భూముల్ని సమకూర్చుతామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అంతర్జాతీయ విమనాశ్రయానికి 60 కిలో మీటర్లలోపే భూముల్ని సేకరించే పనిలో అధికారులు సిద్ధమయ్యారు. ఇప్పటికే వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ నియోజకవర్గంలో భూ సేకరణ షురూ చేశారు. రంగారెడ్డి జిల్లా ముచ్చర్లలో 20 వేల ఎకరాల్లో ఫార్మా సిటీ పెట్టాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రభుత్వం దాన్ని రద్దు చేసింది. ఒకే చోట ఫార్మా సిటీ పెడితే వ్యతిరేకత వస్తున్నందున రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో 10 క్లస్టర్లు ఏర్పాటు చేయబోతుంది. ఒక క్లస్టర్‌లో మూడు, నాలుగు ఫార్మా విలేజీలుంటాయి. రంగారెడ్డి జిల్లా ముచ్చర్లలో ఇప్పటికే 9 వేల ఎకరాలు అందుబాటులో ఉండగా, నల్లగొండ జిల్లాలో 1300, వికారాబాద్ జిల్లాలో 1373 ఎకరాలు సేకరించనున్నారు. మెదక్ జిల్లాలో 900, సంగారెడ్డి జిల్లాలో మూడు గ్రామాల్లోనే 2003 ఎకరాలు సేకరిస్తున్నారు.

మూడు ఊర్లు.. 2003 ఎకరాలు

సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండలంలోని డప్పూర్, వడ్డి, మాల్గి మూడు ఊర్లలో 2003 ఎకరాల్ని సేకరించాలని గుర్తించారు. డప్పూర్‌లోనే 1465.25 ఎకరాలకు గాను ప్రభుత్వ భూమి 491.24 ఎకరాలు, పట్టా భూమి 974.01 ఎకరాలు సేకరిస్తారు. ఊర్లో 450 కుటుంబాలున్నాయి. 3 వేల ఎకరాల భూములుండగా చెర్వు, కుంటలు, వాగులు, గుట్టలు, ఊరు, రోడ్లు పోగా మిగిలింది రెండు వేల ఎకరాలు. ఆ భూమంతా నీటి లభ్యత ఉండటంతో బోర్లు, బావులు తవ్వి పత్తి, చెరకు, కూరగాయలు, ఇతర వాణిజ్య పంటల్ని పండిస్తున్నారు. రెండు పంటలు పుష్కలంగా పండటంతో రైతులు ప్రశాంతంగా జీవిస్తున్నారు. ఉన్నట్టుండి పొలాల్లో సర్వేయర్లు దిగడంతో రైతుల్లో దిగులు మొదలైంది. కురుబొద్దీన్, లాల్‌మహ్మద్, నన్నేసాబ్ మూడు కుటుంబాలకున్న 30 ఎకరాలు పోతుంది. జానిపాషకు ఆరు ఎకరాలు, లసుముకొండకున్న 5.10 ఎకరాలు పోనుంది.

20 వేల ఎకరాల్లో 10 క్లస్టర్లు

భూమి పోతే పిల్లలు బతికేదెట్ల అని నవతెలంగాణ బృందం ఎదుట కన్నీరు పెడుతున్నారు. ఇలా ఆ ఊరిలో ఒక్కరా.. ఇద్దరా.. 200 కుటుంబాలకు చెందిన 93 సర్వే నెంబర్లలో ఉన్న వెయ్యి ఎకరాల పట్టా భూములు పోనున్నాయి. వడ్డీ గ్రామంలోనూ 11 సర్వే నెంబర్లలో ఉన్న 282.13 ఎకరాలకు గాను 220.23 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. మరో 61.30 ఎకరాల పట్టా భూముల్ని సేకరిస్తారు. మాల్గి గ్రామంలోనూ 256.01 ఎకరాలకు గాను 195.10 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా.. మరో 60.31 ఎకరాల పట్టా భూములు పోనున్నాయి. మూడు గ్రామాల్లో కలిపి 1096 ఎకరాల్ని కంపెనీల పేర లాక్కోనున్నారు. మెదక్ జిల్లాలోని మాసాయిపేట మండలంలోని అచ్చంపేటలో 60 నుంచి 86 వరకు, 115,129,130 సర్వే నెంబర్లలో 629 ఎకరాలు, హకీంపేటలోని 12,17,19,20, 95 సర్వే నెంబర్ల నుంచి 150 ఎకరాలు, రామంతాపూర్‌లో 389 సర్వే నెంబర్‌లో 120 ఎకరాల్ని సేకరిస్తున్నారు.

పల్లెల్లో కాలుష్య కుంపటి..

పచ్చని పొలాలు, అడవులతో విరాజిల్లే పల్లెల్లో ఫార్మా కంపెనీలు పెట్టడం వల్ల పర్యావరణం విధ్వంసం అవ్వద్ది. కంపెనీలు వదిలే కాలుష్య జలాలతో భూగర్భ జలాలు కలుషితమై పంటలే కాదు జీవరాసులూ బతికే పరిస్థితి ఉండదు. విష వాయువుల వల్ల చుట్టూ పాతిక కిలోమీటర్ల వరకు ఊపిరి పీల్చడమే కష్టమవ్వద్దని పర్యావరణ వేత్తలు అంటున్నారు. సంగారెడ్డి, పటాన్‌చెరు, హత్నూర, జిన్నారం, ఖాజిపల్లిలో నెలకొన్న ఫార్మా కంపెనీల నుంచి నిత్యం వెలువడే వాయు, జల, వ్యర్థ కాలుష్యంతో ప్రజలు ఊపిరాడక చస్తూ బతుకుతున్నారు. పంటలు సైతం పాడైపోతున్నాయి. తాజాగా న్యాల్‌కల్ మండంలోని డప్పూర్, వడ్డీ, మాల్గి గ్రామాల్లోనూ ఫార్మా కంపెనీలు రాబోతున్నట్టు అధికారిక వర్గాల సమాచారం.

భూములు లాక్కోవద్దంటూ వినతి

ఫార్మా కంపెనీల కోసం తమ భూముల్ని లాక్కోవద్దంటూ మూడు ఊర్ల రైతులు తహసీల్దార్‌కు విన్నవించారు. వందలాది మంది రైతులు న్యాల్‌కల్ మండల కేంద్రంలో నిరసన తెలిపారు. ప్రాణంలాంటి భూముల్ని లాక్కుంటే మా ప్రాణం పోయినట్టేనని, మమ్మల్ని చంపి కంపెనీలకు భూములు తీసుకోండి అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే చేయొద్దంటూ వేడుకున్నారు.

బలవంతపు భూసేకరణ ఆపాలి: రామచంద్రం, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు

న్యాల్‌కల్ మండలంలో రెండు వేల ఎకరాల పంట భూముల్ని బలవంతంగా లాక్కోవడం ఆపాలి. ఫార్మా కంపెనీల పేర రైతుల్ని రోడ్డున పడేయొద్దు. ఇప్పటికే నిమ్జ్ పేర వేల ఎకరాల్ని తీసుకున్నారు. మళ్లీ మూడు ఊర్లల్లో రెండు వేల ఎకరాల్ని తీసుకుంటే ఆ ఊర్ల ప్రజలు ఏం చేసి బతకాలి. నిర్వాసితుల పక్షాన సీపీఐ(ఎం) పోరాడుతుంది.

భూముల్ని లాక్కుంటే రైతేం కావాలి



భూముల్ని లాక్కుంటే రైతులేం కావాలి. పడావు ప్రభుత్వ భూముల్లో కంపెనీలు పెట్టాలి. పంటలు పండే పట్టా భూముల్ని కంపెనీలకిస్తే రైతులంతా పట్టణాలకెళ్లి కూలీలుగా బతకాల్నా..? మా భూముల్ని అన్యాయంగా తీసుకుంటే సహించం. మాకు భూమే జీవనాధరం. భూమికి భూమి ఇస్తే తప్ప మాకు న్యాయం జరగదు.

- ఎండీ అజీమ్, మాల్గి

భూమి పోతే ఏం చేసి బతకాలి



పంట భూములు పోతే మేం ఏం చేసి బతకాలి. రెండు పంటలు పండే భూముల్ని కంపెనీలకు తీసుకోవడం దారుణం. మార్కెట్‌లో ఎకరం ధర కోటి ఉంది. సర్కార్ మొక్కుబడిగా ఇస్తమంటే మేమెట్ల భూమి ఇస్తం. సర్వే పనుల్ని అడ్డుకుంటాం. మా భూముల్లో కంపెనీలు పెట్టి మమ్ముల్ని ఊర్లోంచి వెళ్లగొట్టే కుట్ర సరైంది కాదు.

- శివరాజ్: దప్పూర్, రైతు

చికాగోలో పాలస్తీనాకు సంఘీభావంగా భారీ ర్యాలీ



చికాగోలో సోమవారం డెమొక్రాటిక్ నేషనల్ కన్వెన్షన్ హాలుకి వెలుపల పాలస్తీనాకు సంఘీభావంగా నిర్వహించిన భారీ ప్రదర్శన. గాజాలో తక్షణమే కాల్పుల విరమణకు డిమాండ్ చేస్తూ సాగిన ఈ ప్రదర్శనలో 40 వేల మంది వరకూ పాల్గొన్నారు.

విస్తరించిన దాడులు !

- శిధిలాల్లోనే పాలస్తీనియన్ల జీవనం
- అంతర్జాతీయ కార్యాచరణకు పిలుపిచ్చిన హమాస్

గాజా : ఇప్పటివరకు పదాతి దాడులు జరగని సెంట్రల్ డేర్ అల్ బాలాహ్‌లో తమ సైన్యం దాడులకు ఉపక్రమించిందని మిలటరీ ప్రకటించింది. అక్కడ నుండి ఖాళీ చేయాల్సిందిగా పాలస్తీనియన్లను ఆదేశించింది. కాగా పాలస్తీనియన్లు కేవలం శిధిలాల్లోనే జీవిస్తున్నారని ఐక్యరాజ్య సమితి పాలస్తీనా శరణార్ధుల సంస్థ (యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎ) ప్రతినిధి లూయిస్ వాటరిడ్జ్ వ్యాఖ్యానించారు. ఎక్కడికక్కడ ఖాళీ చేయాలని, ఇతర ప్రాంతాలకు తరలిపోవాలని ఆదేశాలు జారీ చేస్తున్న నేపథ్యంలో వారికి ఆ శిధిలాల్లో నివసించడం మినహా మరో అవకాశం లేకుండా పోయిందని అన్నారు. దాడులు అడ్డూ అదుపు లేకుండా కొనసాగుతునే వున్నాయని అన్నారు.

ప్రాంతీయ ఉద్రిక్తతలు పెచ్చరిల్లుతున్న తరుణంలో మధ్యప్రాచ్యానికి పలు ఎయిర్‌లైన్స్ సంస్థలు మరిన్ని విమానాలను రద్దు చేశాయి.

సహాయక కార్యకలాపాలు చేపట్టే కార్యకర్తలపై ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులకు వ్యతిరేకంగా అంతర్జాతీయ కార్యాచరణకు హమాస్ పిలుపిచ్చింది. గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న దాడులను, ఊచకోతలను నేరపూరితమైన చర్యలుగా, ఉల్లంఘనలుగా పరిగణించాలని అన్ని దేశాలను కోరింది. ఆధునిక చరిత్రలోనే అత్యంత హేయమైన ఊచకోతను తమ ప్రజలు గత పది మాసాలుగా అనుభవిస్తున్నారని హమాస్ ఒక ప్రకటనలోపేర్కొంది. ప్రపంచ మానవతా దినోత్సవం సందర్భంగా ఈ ప్రకటన జారీ చేసింది.

గాజాలో కాల్పుల విరమణ ఒప్పందానికి ఇదే చివరి అవకాశం : బ్లింకెన్

టెల్ అవీవ్ : గాజాలో కాల్పుల విరమణ ఒప్పందానికి ఇదే చివరి అవకాశమని అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ సోమవారం వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందం కోసమే బ్లింకెన్ ఆదివారం టెల్‌అవీవ్ చేరుకున్నారు.

గాజా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇక ఖరారు చేయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ ఒప్పందం పూర్తయి, హమాస్ చేతిలో ఉన్న బందీలను ఇజ్రాయిల్‌కు అప్పగిస్తే, గాజాలో గత 10 నెలలుగా సాగుతున్న ఊచకోతలు, దాడులు నుండి పాలస్తీనియన్లకు ఉపశమనం కలుగుతుందన్నారు.

"ఇది నిర్ణయాత్మకమైన క్షణం. బందీలను ఇంటికి చేర్చడానికి, కాల్పుల విరమణకు, శాంతి భద్రతలు కల్పించడానికి, ప్రతి ఒక్కరినీ మెరుగైన స్థితిలో వుంచేందుకు ఇదే ఉత్తమమైనది. చివరిది కావచ్చు" అని ఇజ్రాయిల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్‌తో చర్చల అనంతరం బ్లింకెన్ వ్యాఖ్యానించారు. ఈ ప్రక్రియను నిర్వీర్యం చేసేందుకు ఎవరూ ఎలాంటి చర్యలు తీసుకోకుండా చూసుకోవాల్సిన సమయం కూడా ఇదేనని అన్నారు.

గాజాలో దాడులు ప్రారంభమైనప్పటి నుండి బ్లింకెన్ మధ్యప్రాచ్యంలో పర్యటించడం ఇది తొమ్మిదవసారి. కాల్పుల విరమణ ఒప్పందంపై చర్చలు జరిపేందుకు మధ్యవర్తిత్వం నెరుపుతున్న దేశాల ప్రతినిధులు ఈ వారంలో కైరోలో సమావేశం కానున్నారు. ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ, రక్షణ మంత్రిలతో చర్చల అనంతరం బ్లింకెన్ మంగళవారం ఈజిప్ట్ వెళ్లనున్నారు. కాగా ఈ తాజా ప్రతిపాదనపై హమాస్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది.

గ్రాట్యుటీ ఉద్యోగి హక్కు : హైకోర్టు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదవి విరమణ పొందిన ఉద్యోగికి ఇచ్చే గ్రాట్యుటీ వాళ్ల హక్కనీ, అదెవరి దయాదాక్షిణ్యాలపై ఇచ్చేది కాదని హైకోర్టు మరోసారి తీర్పు చెప్పింది. గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును తాజాగా డివిజన్ బెంచ్ ఆమోదించింది. ఈసీఐఎల్ దాఖలు చేసిన అప్పీల్‌ను కొట్టేసింది. పెంచిన గ్రాట్యుటీకి ఉద్యోగులు అర్హులంటూ ప్రావిడెంట్ ఫండ్ అప్పీలేట్ అథారిటీ తీర్పును ఆ సంస్థ హైకోర్టులో సవాల్ చేస్తే సింగిల్ జడ్జి కొట్టేశారు. ఈ తీర్పును సవాల్ చేస్తూ అప్పీల్ దాఖలు చేయగా, ఈ పిటిషన్‌ను కూడా చీఫ్ జస్టిస్ బెంచ్ సోమవారం డిస్మిస్ చేసింది. 2007 నుంచి10 వరకు పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రూ.3.5 లక్షలు కాకుండా రూ.10 లక్షలు చెల్లించాలన్న అథారిటీ తీర్పును ఆమోదించిన సింగిల్ జడ్జి తీర్పులో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. గ్రాట్యుటీ మొత్తాన్ని రూ.10 లక్షలకు పెంచుతూ 2007నే బోర్డు ఆఫ్ డైరెక్టర్లు తీర్మానం మేరకు చెల్లించాలని తీర్పు చెప్పింది.

బాధితురాలి ఇంటి వద్దే వాంగ్మూలం తీసుకోవాలి

అత్యాచారానికి గురై తీవ్ర భయభ్రాంతుల్లో ఉన్న అంధ బాలిక వాంగ్మూలాన్ని ఆమె ఇంటి వద్దే తీసుకోవాలని జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు

. హైదరాబాద్ మలక్‌పేట్‌లోని అంధ బాలికల హాస్టల్ బాలికపై బాత్‌రూమ్‌లు కడిగేందుకు వచ్చిన నరేశ్ అత్యాచారం చేశాడు. ఈ కేసులో మేజిస్ట్రేట్ ముందుకు వచ్చి వాంగ్మూలం ఇవ్వాలని బాలికపై దర్యాప్తు అధికారి ఒత్తిడి తెస్తున్నారంటూ ఆమె తల్లి హైకోర్టును ఆశ్రయించారు. బాలికకు ఇబ్బంది కలుగకుండా వాంగ్మూలం ఇంటి వద్దే తీసుకొని, సమీపంలోని మేజిస్ట్రేట్ ద్వారా వాంగ్మూనం నమోదు చేయాలని దర్యాప్తు అధికారులను న్యాయమూర్తి ఆదేశించారు

జీపీల తొలగింపు సరైనదే

జిల్లా కోర్టుల్లో ప్రభుత్వ న్యాయవాదులను తొలగిస్తూ ప్రభుత్వ ఇచ్చిన జీవో చట్టబద్ధమేనని హైకోర్టు తీర్పు చెప్పింది.గత ప్రభుత్వంలో నియమితులైన జీపీలు, ఏజీపీ, ఏపీపీ, ప్రత్యేక లాయర్ల నియామకాలు చేసిన వాళ్లను తొలగిస్తూ గత జూన్ 26న న్యాయ శాఖ జీవో 354ను రద్దు చేయాలని భువనగిరికి చెందిన జీపీ నాగారం అంజయ్య ఇతరులు ఆశ్రయించారు. పిటిషన్లను డిస్మిస్ చేసిన హైకోర్టు, ప్రభుత్వ జీవో చట్టబద్ధమేనని తేల్చింది

ఆర్డీవోకు అధికారం లేదు

భూ రికార్డులను సవరించడానికి రెవెన్యూ డివిజనల్ అధికారి(ఆర్డీవో)కి అధికారం లేదని హైకోర్టు స్పష్టం చేసింది. భూవివాదంపై అభ్యంతరాలుంటే జిల్లా కలెక్టర్ చట్ట ప్రకారం తిరిగి ఆ ప్రక్రియను చేపట్టవచ్చనని చెప్పింది. మెదక్ జిల్లా నాల్కల్ మండలం మామిడ్గిలో 50 ఎకరాల చెరువు పరిధిలోని భూమిపై తమకు హక్కులున్నాయంటూ అనిత ఇతరులు హైకోర్టును ఆశ్రయించారు.

భూ రికార్డులను సవరించిన మేరకు తహసీల్దార్ చర్యలు తీసుకోలేదన్న మరో పిటిషన్ వేశారు. నాల్కల్ మండలం మామిడ్గి చెరువు శిఖం భూమి విషయంలో ఆర్డీవో సుమోటోగా రికార్డులను మార్పు చేయడాన్ని హైకోర్టు ఆక్షేపించింది. వాటిని పూర్వపు స్థితిలోకి మార్పు చేయాలని ఆదేశించింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే బెంచ్, ఆర్డీవో ఇచ్చిన ఆదేశాలను డిస్మిస్ చేసింది.

గోదావరిలో నీళ్లు మాయం

- గతంలోనే నిపుణుల నివేదిక
- ఏపీ ముఖ్యమంత్రికి రాఘవులు లేఖ
- దయాఫ్రం వాల్ నిర్మాణంపై ఉన్నతస్థాయి కమిటీ
- నిర్వాసితులకు ఉదారంగా పరిహారం, పునరావాసం కల్పించాలి



అమరావతి : గోదావరిలో ప్రవహించే నీరు పెద్ద మొత్తంలో మాయమవుతోందంటూ నిపుణులు గతంలోనే ఇచ్చిన నివేదికపై ప్రభుత్వ వైఖరేమిటో తెలియజేయాలని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు కోరారు. ఈ మేరకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆయన సోమవారం ఒక లేఖ రాశారు. ముఖ్యమైన ఈ సాంకేతిక విషయాన్ని ప్రభుత్వం విస్మరిస్తుండటంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. గోదావరిలో ప్రవహించే నీటిలో భారీ మొత్తంలో కోయిదా-పోలవరం మధ్య మాయవుతున్నట్లు, దీనిని నిరోధించకపోతే ప్రాజెక్టు పూర్తిచేసినా రిజర్వాయర్ నీరు కొన్ని రోజుల్లోనే ఇంకిపోతాయని నీటిపారుదలరంగ నిపుణులు గతంలోనే హెచ్చరించిన విషయాన్ని రాఘవులు ప్రస్తావించారు. ఈ సమస్యపై ప్రభుత్వ ఆదేశాల మేరకు పరిశోధన చేసిన భౌగోళిక నిపుణులు ఉపరితంలో ఎక్కడా లీకు కావడం లేదని, నదీగర్భంలో లీకు జరుగుతుందే మోనని పరిశీలించాలని నివేదించారని తెలిపారు. ఈ అంశంపై ప్రభుత్వాలు ఇప్పటివరకూ అవసరమైన చర్యలు తీసుకోలేదని తెలిపారు. తీసుకునిఉంటే నిర్ధారణలేమిటో బయటపెట్టాలని కోరారు. లీకేజీ నిజమయితే కొత్త డయాఫ్రం వాల్ వల్ల ప్రయోజనం ఏమీ ఉండదని పేర్కొన్నారు. ఈ విషయాలను కీర్తిశేషులు ప్రొఫెసర్ శివాజీరావు, విశ్రాంత నీటిపారుదల ఇంజనీరు సుబ్బారాయుడు ప్రభుత్వం దృష్టికి గతంలోనే తెచ్చారని, ఈ విషయంపై ప్రభుత్వ వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని ఆయన కోరారు.

పోలవరం ప్రాజెక్టు కార్యాలయంలో ఫైళ్లు దహనం అయ్యాయన్న వార్త దిగ్భ్రాంతిని కలిగించిందని పేర్కొన్నారు. దగ్ధమైన ఫైళ్లు భూనిర్వాసితుల పరిహారం చెల్లింపులకు సంబంధించినవని, చెల్లింపుల్లో జరిగిన అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు ఫైళ్లను కాల్చివేశారని మీడియాలో కథనాలు వచ్చాయని, ఇది మరింత ఆందోళన కలిగించే అంశమని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు వల్ల ప్రత్యక్షంగా గిరిజనులకు ఏమాత్రమూ ప్రయోజనం లేకపోయినా కొంప, గోడు, భూములు సర్వస్వాన్ని త్యాగం చేశారని గుర్తుచేశారు. దీనిని దృష్టిలో ఉంచుకుని గిరిజన నిర్వాసితులకు ఎవరికన్నా ఎక్కువగా పరిహారం ఇచ్చి, పునరావాసం కల్పించడం ప్రభుత్వ ధర్మమని తెలిపారు. ఇప్పటి వరకూ నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వాలు నిర్లక్ష్యంచేస్తూ వచ్చాయని పేర్కొన్నారు.

శాంతియుత పరిష్కారానికి సాయపడతాం

- కీవ్‌లో పర్యటనకు ముందు కేంద్రం ప్రతిపాదన

న్యూఢిల్లీ : ఉక్రెయిన్‌లో ఘర్షణలకు శాంతియుత పరిష్కారాన్ని కనుగొనడానికి సహాయపడేందుకు సిద్ధంగా వున్నట్లు భారత్ సోమవారం తెలిపింది. కీవ్‌లో ప్రధాని మోడీ పర్యటించడానికి కొద్ది రోజులు ముందుగా భారత ప్రభుత్వం ఈ ప్రతిపాదన చేసింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో చర్చలు జరిపేందుకు ఈ నెల 23న మోడీ కీవ్ వెళ్లనున్నారు. భారత్ ఎప్పుడూ దౌత్యాన్ని, చర్చల ప్రక్రియనే ప్రోత్సహిస్తుందని విదేశాంగ శాఖ కార్యదర్శి (పశ్చిమ) తన్మయ లాల్ మీడియా సమావేశంలో చెప్పారు. అధ్యక్షుడితో చర్చల్లో దీనిపై కూడా చర్చ జరుగుతుందని తెలిపారు. అటు రష్యా ఇటు ఉక్రెయిన్ రెండు దేశాలతో భారత్ సంబంధాలు కొనసాగిస్తోంది.

రాష్ట్రంలోనే ఉంటాం : కేన్స్ టెక్నాలజీ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తమ సంస్థ తెలంగాణలోనే కొనసాగుతుందని సెమీకండక్టర్ల తయారీ సంస్థ కేన్స్ టెక్నాలజీ సీఈవో రఘు ఫణికర్ స్పష్టం చేశారు. ఈ నెల 23న కొంగరకలాన్‌లో కేన్స్ సంస్థ అడ్వాన్స్ ఎలక్ట్రానిక్ యూనిట్‌ను ప్రారంభించబోతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ముఖ్యఅతిథిగా ఆహ్వానించేందుకు సోమవారంనాడాయన సచివాలయానికి వచ్చారు. సీఎంను కలిసి ఆహ్వానపత్రం అందించారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న 'ఓశాట్' యూనిట్ ఇండియన్ సెమికండక్టర్ మిషన్ పరిశీలనలో ఉన్నదనీ, ఐఎస్‌ఎం అనుమతి రాగానే దీని ఆపరేషన్స్ ప్రారంభిస్తామని చెప్పారు.